



తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక






సంపుటి: 04 సంచిక: 211 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 10 మంగళవారం సెప్టెంబరు 2024 పేజీలు: 8 వెల: రూ. 6/-


# ఇన్‌సైడ్ వార్?



ఒకరిద్దరు తప్పితే మిగిలిన ఎమ్మెల్యేలు అంతా పార్టీ ఇన్‌చార్జులతో ఇబ్బందులు ఎదుర్కొంటు ఉండటమే.. వలసలకు బ్రేక్ పడిందనే వాదన వినిపిస్తోంది. 26 మంది ఎమ్మెల్యేలను చేర్చుకుని బీఆర్‌ఎస్‌కు ప్రతిపక్ష హోదా దక్కకుండా చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తుండగా, ఆయన లక్ష్యానికి గండి కొట్టేలా పార్టీ ఇన్‌చార్జులు ప్రవర్తిస్తున్నారనే విమర్శలు ఎదుర్కొంటున్నారు. వలస ఎమ్మెల్యేలకు.. పార్టీ క్యాడర్‌కు మధ్య సమన్వయం కుదర్చాల్సిన పార్టీ విభాగం? అంతా సీఎం చూసుకుంటారులే అని వదిలేయడంతో రోజురోజుకు సమస్య తీవ్రమవుతోందం టున్నారు. ఇదే సమయంలో వివాదాలను చక్కదిద్దేందుకు ఆయా జిల్లా మంత్రులు ప్రయత్నిస్తున్నప్పటికీ. ఇన్‌చార్జులు లెక్క చేయడం లేదు.

### జంపింగ్‌లకు స్థానిక నేతలతో వివాదాలు
### పార్టీ ఇన్‌ఛార్జులతో ఇబ్బందులు
### ధిక్కార స్వరాలను అదుపుచేయలేకపోతున్న జిల్లా మంత్రులు
### నియోజకవర్గాల్లో నిత్యం ఏదో ఒక రచ్చ
### పార్టీలో చేరేందుకు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల వెనుకడుగు

హైదరాబాద్ సెప్టెంబర్ 9, బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలకు?. హస్తం పార్టీలో ఎదురుదెబ్బలే తగులుతున్నాయని ప్రచారం జరుగుతోంది. ఆపరేషన్ ఆకర్ష్‌లో భాగంగా బీఆర్‌ఎస్ నుంచి 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి వలస రాగా, ఒకరిద్దరికి తప్ప మిగిలిన చోట.. ఎమ్మెల్యేలను స్థానిక కాంగ్రెస్ నేతలు కలుపుకుని పోవడం లేదనే వాదన వినిపిస్తోంది. ఇలాంటి చోట వలస ఎమ్మెల్యేలతో

మిగతా 2లో

## ఎమ్మెల్యేల అనర్హతపై 4 వారాల్లో నిర్ణయం తీసుకోండి

### పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు కీలక తీర్పు

2



పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతలపై హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై 4 వారాల్లో నిర్ణయం తీసుకోవాలంటూ స్పీకర్ కార్యాలయానికి ఆదేశాలు జారీ చేసింది.

## చేనేతలకు 30 కోట్ల రుణమాఫీ...

### ఎన్నికల్లో సెలక్షన్లు, కలెక్షన్లు చేసి త్యాగమని కొందరు చెప్పుకుంటున్నారు
### కొండా లక్ష్మణ్ బాపూజీని తెలంగాణ ఎప్పుడూ గుర్తుస్తుంది
### ఐఐహెచ్‌టీకి ఆయన పేరు పెడతాం సీఎం రేవంత్ రెడ్డి

2



## బీసీ కమిషన్ చైర్మన్‌గా బాధ్యతలు

### సభ్యులుగా ముగ్గురు పదవీ స్వీకరణ



2

తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్‌గా నిరంజన్ సోమవారం పదవీ బాధ్యతలను స్వీకరించారు. కమిషన్ సభ్యులుగా రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి కూడా బాధ్యతలను స్వీకరించారు. సాగునీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## పిఎసి చైర్మన్‌గా అరికెపూడి గాంధీ

### మూడు కమిటీలు ఏర్పాటుకు శా సనసభ ఉత్తర్వులు జారీ చేసింది.



రాష్ట్రం లో మూడు కమిటీలు ఏర్పాటు చేస్తూ శా సనసభ ఉత్తర్వులు జారీ చేసింది. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ(పిఎసి) చైర్మన్‌గా ఎం ఎల్‌ఎ అరికెపూడి గాంధీ, ఎస్టిమేషన్ క మిటీ(అంచనాల కమిటీ) చైర్మన్‌గా ఎన్. పద్మావతిరెడ్డి, పబ్లిక్ అండర్ కమిటీ చై ర్మన్‌గా కె.శంకరయ్యను నియమిస్తూ శా సనసభ కార్యదర్శి వి.నరసింహాచార్యు లు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మూడు కమిటీలకు కలిపి ఒక్కో కమిటీలో 12 మంది చొప్పున సభ్యులను నియమించారు.

2

# మరోసారి డేంజర్ బెల్స్

### మున్నేరు నదికి పెరిగిన వరద సుమారు 8 అడుగులు పెరిగిన ప్రవాహం
### శివారు కాలనీలు ఖాళీ చేయిస్తున్న అధికారులు
### ముంపు బాధితులు పునరావాస కేంద్రాలకు తరలింపు



ఖమ్మం, సెప్టెంబర్ 9, ఖమ్మంలో మరోసారి డేంజర్ బెల్స్ నెలకొన్నాయి. రాత్రి కురిసిన భారీ వర్షానికి మున్నేరు నదికి వరద పెరిగింది. దీంతో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయికి వరద పెరిగింది.రాత్రి కురిసిన భారీ వర్షానికి మున్నేరుకు వరద క్రమంగా పెరుగుతుంది. దాదాపు రాత్రి 8 అడుగుల నీటి ప్రవాహం పెరిగింది. ప్రస్తుతం 16 అడుగులు దాటి ప్రవాహం వస్తుండడంతో అధికారులు అప్రమత్తమయ్యాయి.ఈ నేపథ్యంలో శివారు కాలనీలను అధికారులు ఖాళీ చేయిస్తున్నారు. దానవాయిగూడెం, రామన్నపేట, ప్రకాష్ నగర్, మోతీనగర్ ముంపు ప్రాంతాల ప్రజలను అర్ధరాత్రి పునరావాస కేంద్రాలకు తరలించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రజలు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు.మరోవైపు, భారీ వర్షాలు, వరదలతో ప్రధాన నదులు పొంగిపొర్లుతున్నాయి. అయితే రాష్ట్రంలో రానున్న మూడు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. దాదాపు 13 జిల్లాలకు ఎల్లో అలర్ట్

## 'రైల్వే రోడ్ల' విస్తరణకు సహకరించండి

### సీఎం రేవంత్‌కు కిషన్‌రెడ్డి లేఖ



రైల్వే రోడ్ల' విస్తరణకు సహకరించండి సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు వెళ్లే రోడ్ల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కోరారు.

2

## బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ బాధ్యతలు

హైదరాబాద్, సెప్టెంబర్9 : తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్‌గా నిరంజన్ సోమవారం పదవీ బాధ్యతలను స్వీకరించారు. కమిషన్ సభ్యులుగా రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి కూడా బాధ్యతలను స్వీకరించారు. సాగునీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వారికి శుభాకాంక్షలు తెలిపారు. చైర్మన్, సభ్యులకు పలువురు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, కమిషన్ కార్యాలయ ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు. వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నేత వీ హనుమంతరావు, బీసీ సంక్షేమశాఖ కమిషనర్ బాల మాయాదేవి, బీసీ సంక్షేమశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పిఎసి చైర్మన్‌గా అరికెపూడి గాంధీ

హైదరాబాద్ : రాష్ట్రం లో మూడు కమిటీలు ఏర్పాటు చేస్తూ శా సనసభ ఉత్తర్వులు జారీ చేసింది. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ(పిఎసి) చైర్మన్‌గా ఎం ఎల్ఎ అరికెపూడి గాంధీ, ఎస్టిమేషన్ క మిటీ(అంచనాల కమిటీ) చైర్మన్‌గా ఎన్. పద్మావతిరెడ్డి, పబ్లిక్ అండర్ కమిటీ చై ర్మన్‌గా కె.శంకరయ్యను నియమిస్తూ శా సనసభ కార్యదర్శి వి.నరసింహాచార్యు లు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మూడు కమిటీలకు కలిపి ఒక్కో కమిటీలో 12 మంది చొప్పున సభ్యులను నియమించారు. పిఎసిసభ్యులుగా ఎంఎల్ఎలు వేముల ప్రశాంత్‌రెడ్డి, గంగుల కమలాకర్, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, చిక్కుడు వంశీకృష్ణ, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, రామ్‌రావు పవార్, అబ్దుల్లా బలాలా, కూనంనేని సాంబశివరావు, ఎంఎల్‌సిలు టి.జీవన్‌రెడ్డి,టి.భానుప్రసాద్‌రావు, ఎల్.రమణ, సత్యవతి రాథోడ్ నియామకం కాగా, అంచనాల కమిటీ సభ్యులుగా ఎంఎల్ఎలు సునీతా లక్ష్మారెడ్డి, దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, మాగంటి గోపీనాథ్, సిహెచ్ విజయరామారావు, కోరం కనకయ్య, రాందాస్ మాలోతు, యశస్విని మామిడాల, పి.రాకేష్‌రెడ్డి, ఎంఎల్‌సిలు ఎంఎస్ ప్రభాకర్‌రావు, సుంకరి రాజు, టి.రవీందర్‌రావు, వి.యాదవరెడ్డి నియమితులయ్యారు. అలాగే పబ్లిక్ అండర్‌టేకింగ్ కమిటీ సభ్యులుగా ఎంఎల్ఎలు సబితా ఇంద్రారెడ్డి, కె.పి.వివేకానంద, వేముల వీరేశం, కుంభం అనిల్‌కుమార్ రెడ్డి, రాజాసింగ్, పటోళ్ల సంజీవరెడ్డి, లక్ష్మీకాంతరావు, కౌసర్ మోహియుద్దీన్, ఎంఎల్‌సిలు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, శేరి సుభాష్‌రెడ్డి, తాత మధుసూదర్, మిర్జా రియాజుల్ హసన్‌లు నియమితులయ్యారు.

## నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోండి...

హైదరాబాద్ : పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతలపై 4 వారాల్లో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కార్యాలయానికి హైకోర్టు ఆదేశాలిచ్చింది. లేదంటే తామే సుమోటో కేసుగా తీసుకుని విచారిస్తామని స్పష్టం చేసింది. ఈ మేరకు ఇవాళ విచారణ చేపట్టిన హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి మారిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావులపై గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద గౌడ్ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. పార్టీ ఫిరాయించిన వారిపై చట్టప్రకారం అనర్హత వేటు వేసేలా స్పీకర్?ను ఆదేశించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు.దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలంటూ బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి సైతం పిటిషన్ దాఖలు చేశారు. పార్టీ ఫిరాయిం చిన వారిపై మూడు నెలల్లో అనర్హత వేటు వేయాలంటూ సుప్రీం కోర్టు ఆదేశాలు ఉన్నాయని, అయినా స్పీకర్ పట్టించుకోవట్లేదని పిటిషనర్ల తరపు న్యాయవాది వెల్లడించారు. స్పీకర్‌ను ఆదేశించే అధికారం హైకోర్టుకు లేదని, స్పీకర్ ఇండ ి పెండెంట్ ట్రైబ్యునల్ అని ప్రతివాదుల తరపు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. గత నెల విచారణను ముగించిన హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. ఈ మేరకు 4 వారాల్లో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కార్యాలయ కార్యదర్శికి ఆదేశాలిస్తూ ఇవాళ తీర్పు వెల్లడించింది

## ఇన్‌సైడ్ వార్ ?

స్థానిక నేతలకు సమన్వయం చేయాల్సిన పార్టీ.. ఆ పని చేయకపోవడంతో రానురాను సమస్య జటిలం అవుతోందని అంటున్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యపై కాంగ్రెస్ కార్యకర్తలు కోడిగుడ్లతో దాడి చేయడాన్ని ఇందుకు ప్రధాన ఉదాహరణగా చెబుతున్నారు. బీఆర్ఎస్ నుంచి వచ్చిన వారిలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కు ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి వర్గం సహాయ నిరాకరణ చేస్తోంది. అదేవిధంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి నియోజకవర్గ ఇన్‌చార్జి సరితతో పొసగడం లేదు. చేవెళ్లలోనూ పార్టీ ఇన్‌చార్జి భరత్‌తో ఎమ్మెల్యే యాదయ్య వర్గానికి గ్యాప్ కంటిన్యూ అవుతోంది. సీనియర్ నేత పోచారం శ్రీనివాస్‌రెడ్డికి పార్టీ ఇన్‌చార్జి ఏనుగు రవీందర్‌రెడ్డికి మధ్య రాజీ కుదరలేదని ప్రచారం జరుగుతోంది. ఇక ఖైరతాబాద్‌లోనూ ఎమ్మెల్యే దానం నాగేందర్, ఇన్‌చార్జి విజయారెడ్డి వర్గాల మధ్య విభేదాలు కొనసాగుతున్నాయని చెబుతున్నారు.ఇలా ఒకరిద్దరు తప్పితే మిగిలిన ఎమ్మెల్యేలు అంతా పార్టీ ఇన్‌చార్జులతో ఇబ్బందులు ఎదుర్కొంటు ఉండటమే.. వలసలకు బ్రేక్ పడిందనే వాదన వినిపిస్తోంది. 26 మంది ఎమ్మెల్యేలను చేర్చుకుని బీఆర్ఎస్‌కు ప్రతిపక్ష హోదా దక్కకుండా చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తుండగా, ఆయన లక్ష్యానికి గండి కొట్టేలా పార్టీ ఇన్‌చార్జులు ప్రవర్తిస్తున్నారనే విమర్శలు ఎదుర్కొంటున్నారు. వలస ఎమ్మెల్యేలకు.. పార్టీ క్యాడర్‌కు మధ్య సమన్వయం కుదర్చాల్సిన పార్టీ విభాగం? అంతా సీఎం చూసుకుంటారులే అని వదిలేయడంతో రోజురోజుకు సమస్య తీవ్రమవుతోందంటున్నారు.ఇలాంటి సమస్యలను పార్టీ పరంగా పరిష్కరించాల్సివున్నప్పటికీ? ఇదే సమయంలో వివాదాలను చక్కదిద్దేందుకు ఆయా జిల్లా మంత్రులు ప్రయత్నిస్తున్నప్పటికీ?. ఇన్‌చార్జులు లెక్క చేయడం లేదు. అలాంటి వారిపై చర్యలు తీసుకునే అధికారం మంత్రులకు కూడా లేకపోవడంతో ధిక్కార స్వరాలను అదుపు చేయలేకపోతున్నారని అంటున్నారు. జగిత్యాలలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మధ్య రాజీ కుదర్చేందుకు ఆ జిల్లా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రయత్నించినా, వృథా ప్రయాసే అయిందంటున్నారు. ఇక గద్వాలలోనూ మంత్రి జూపల్లికి ఎదురుదెబ్బే తగిలింది. తన శిష్యుడైన ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డిని జూపల్లి కాంగ్రెస్‌లో తీసుకురాగా, ఆయన ఆధిపత్యాన్ని నిలదీస్తూ నిత్యం ఏదో రచ్చ చేస్తున్నారు పార్టీ ఇన్‌చార్జి సరిత.ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్‌లో చేరికకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వెనకడుగు వేస్తున్నట్లు తెలుస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి భరోసాతో కాంగ్రెస్‌లోకి వెళ్లినా? స్థానిక కాంగ్రెస్ నేతలతో ఇబ్బందులు కంటిన్యూ అయితే?. ప్రయోజనం ఏముంటుందని ఎమ్మెల్యేలు వెనక్కి తగ్గుతున్నట్లు చెబుతున్నారు. మరి ఈ పరిస్థితులను కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం నూతన రథసారధి ఎలా చక్కదిద్దుతుందనేది ఆసక్తికరంగా మారింది.

## మరోసారి డేంజర్ బెల్స్

జారీ చేశారు. బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం వాయుగండంగా మారనుంది. మూడు రోజుల పాటు వాయు గుండం కొనసాగే అవకాశం ఉందని పేర్కొంది.ఇదిలా ఉండగా, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాత్రి ఖమ్మం చేరుకున్నారు. వరద ప్రాంతాల్లో పర్యటించారు. మున్నేరు శివారు ప్రాంతంలోని ప్రజలను పరామర్శించారు. వరద ఉద్ధృతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు లోతట్టు ప్రాంతాలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు.అలాగే, మున్నేరు నది లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ముంపు బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు.మళ్లీ వర్షాలు కురుస్తుండడంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రభుత్వం సహాయక చర్యల శిబిరాలను మళ్లీ తెరవాలని ఆదేశించారు.రాష్ట్రంలోని పలు జిల్లాల్లో అర్ధరాత్రి భారీ వర్షాలు కురిశాయి. శనివారం రాత్రి 8.30 గంటల నుంచి అర్ధరాత్రి వరకు అత్యధికంగా మహబూబాబాద్‌లో 18.2 సెం.మీ వర్షపాతం నమోదైంది.ఖమ్మంలో జిల్లా తల్లాడలో 12.2 సెం.మీ, రంగారెడ్డి జిల్లా చుక్కాపూర్‌లో 11.1సెం.మీ, అమనగల్‌లో 9.8, భద్రాద్రి జిల్లా చంద్రుగొండలో 9.3 సెం.మీల వర్షం కురిసింది. ఈ వర్షాలకు మున్నేరు నదితోపాటు పలు వాగులకు వరద ఉధృతి పెరిగింది.ఇదిలా ఉండగా, ఖమ్మం జిల్లా వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆదివారం కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పర్యటించనున్నారు. ఖమ్మంలోని 16వ డివిజన్ ధంసాలపురంలో వరద బాధితులను పరామర్శించనున్నారు. పాలేరు నియోజకవర్గంలోని తిర్మలాయపాలెం, రాకాసి తండాలో బాధితులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వరద బాధితులకు కిషన్ రెడ్డి నిత్యావసర వస్తువులు పంపిణీ చేయనున్నారు.

## పోలీస్ స్టేషన్లో కాంగ్రెస్ నేత బర్త్‌డే సెలబ్రేషన్,

మెదక్, సెప్టెంబర్ 9, రాజకీయ నాయకులకు, అధికారులు, పోలీసులకు అవినాభావ సంబంధం ఉంటుందని ప్రతి ప్రభుత్వంలోనూ విమర్శలు వస్తుంటాయి. కొన్ని ఘటనలు గమనిస్తే, ఆ వార్తలు నిజమే అనిపిస్తోంది. తాజాగా ఆందోల్ నియజవర్గంలో పోలీస్ స్టేషన్లో కాంగ్రెస్ నేత పుట్టినరోజు వేడుకలు చేయడం వివాదాస్పదం అవుతోంది. నియజవర్గంలోని వట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రతాప్ రమేష్ జోషి బర్త్ డే సందర్భంగా పోలీసులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అంతటితో ఆగకుండా వట్‌పల్లి ఎస్సై లక్ష్మణ్, కానిస్టేబుల్స్ అందరూ రమేష్ జోషితో బర్త్ డే కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరిపారు.వ్యక్తిగత పరిచయాలు ఉంటే శుభాకాంక్షలు తెలపాలి కానీ, ఇలా అధికార దుర్వినయోగం సరికాదని విమర్శలు వస్తున్నాయి. అది కూడా అందరికీ రక్షణ కల్పించాల్సిన పోలీసులు.. ఓ రాజకీయ నాయకుడి పుట్టినరోజు వేడుకలను పోలీస్ స్టేషన్ లో చేయడంతో హాట్ టాపిక్ అవుతోంది. పోలీసులు సామాన్యులకు రక్షణ, శాంతి భద్రతలు కాపాడటంపై ఫోకస్ చేయకుండా అధికార పార్టీ నేతలకు సేవ చేస్తున్నారంటూ బీఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్నారు. ఆ పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## చేనేతలకు 30 కోట్ల రుణమాఫీ...

హైదరాబాద్, సెప్టెంబర్ 9, చేనేత రుణభారం 30 కోట్ల రూపాయలను తీర్చేందుకు కాంగ్రెస్ సర్కార్ సిద్ధంగా ఉందన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. కుల, చేతి వృత్తులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో 63 లక్షల మంది స్వయం సహాయక సంఘాల సభ్యులున్నారని, ఆయా సంఘాల మహిళలకు ఏటా రెండు చీరలు ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు.సోమవారం హైదరాబాద్ లలితా కళాతోరణంలో ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీని వర్చువల్‌గా ప్రారంభించారు ముఖ్యమంత్రి. ఈ సందర్భంగా చేనేత అభయహస్తం లోగోలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం రేవంత్.. ఒకప్పుడు తెలంగాణ విద్యార్థులు హ్యాండ్లూమ్ టెక్నాలజీ కోర్సు కోసం పొరుగునున్న ఏపీ, ఒడిషాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నా రు. గడిచిన ప్రభుత్వం పదేళ్లుగా అధికారంలో ఉన్నా ఏ మాత్రం చర్యలు తీసుకోలేదన్నారు.ఈ అంశం మా దృష్టికి వచ్చిన వెంటనే కేంద్రం దృష్టికి తీసుకెళ్లామన్నారు సీఎం. కేసీఆర్ కార్యాలయం ఏర్పాటుకు కొండా లక్ష్మణ్ బాపూజీ భూమి ఇచ్చారన్నారు. తెలంగాణ కోసం కొందరు పదవులు వదులుకున్నారని, కానీ కొంతమంది రాజీనామా చేసిమళ్లీ ఎన్నికలు, ఉప ఎన్నికలు తెచ్చారని గుర్తు చేశారు.ఎన్నికల్లో సెలక్షన్లు, కలెక్షన్లు చేసి త్యాగం చేశామని చెప్పుకుంటున్నారని విమర్శించారు సీఎం రేవంత్. గజ్వేల్‌లో ఫామ్ హౌస్ లు ఏర్పాటు చేసుకున్నారని గుర్తు చేశారు. కొండా లక్షణ్ బాపూజీని తెలంగాణ ఎప్పుడూ గుర్తుస్తుందని, ఐఐహెచ్‌టీకి ఆయన పేరు పెడతామన్నారు.వచ్చే ఏడాది నుంచి స్కిల్స్ యూనివర్సిటీలో ఐఐహెచ్‌టీ భవనం ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో ఆర్భాటం, సినీ తారల తళుకు బెళుకులు తప్పా, నేతన్న ఆత్మగౌరవంతో బతికే పరిస్థితి లేదన్నారు. గత ప్రభుత్వం బతుకమ్మ చీరల బకాయిలను చెల్లించకుండా ఆలస్యం చేసిందని, తాము బకాయిలు చెల్లించి.. రాజకీయాలకు అతీతంగా సిరిసిల్ల కార్మికులను ఆదుకున్నామని వెల్లడించారు.నేత కార్మికుల కళ్లలో ఆనందం చూసేందుకు రూ.290 కోట్ల బకాయిలు విడుదల చేశామన్నారు. రైతన్న ఎంత ముఖ్యమో.. నేతన్న కూడా మాకు అంతే ముఖ్యమన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఐఐహెచ్‌టీ విద్యార్థులకు నెలకు రూ. 2500 ప్రోత్సాహకం అందించారు ముఖ్యమంత్రి. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## 'రైల్వే రోడ్ల' విస్తరణకు సహకరించండి

### సీఎం రేవంత్‌కు కిషన్‌రెడ్డి లేఖ

హైదరాబాద్, సెప్టెంబర్ 9 : సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు వెళ్లే రోడ్ల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన సోమవారం సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. రాష్ట్రంలో కొత్త రైల్వేలైన్లు, డబ్లింగ్, ట్రిప్లింగ్, క్వాడ్రప్లింగ్‌తోపాటు లైన్ల ఎలక్ట్రిఫికేషన్ పను లు, 40కి పైగా స్టేషన్ల అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నట్టు తెలిపారు. సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి స్టేషన్లకు పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని చర్లపల్లిలో రూ.415 కోట్లతో కొత్త టెర్మినల్ నిర్మిస్తున్నట్టు చెప్పారు. ఈ టెర్మినల్‌కు ప్రయాణికుల రాకపోకల కోసం ఎఫ్‌సీఐ గోదామువైపు 100 అడుగుల రోడ్డు, ఉత్తరం వైపు 80




అడుగుల మార్గం, మహాలక్ష్మినగర్ వైపు మరో 80 అడుగుల రోడ్డు అవసరం ఉన్నట్టు తెలిపారు. ఇండస్ట్రియల్ షెడ్ల ముందున్న రోడ్డును కూడా 80 ఫీట్లకు విస్తరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని పనులను వీలైనంత త్వరగా పూర్తిచేయించేలా అధికారులను ఆదేశించాలని కిషన్‌రెడ్డి కోరారు. రూ.715 కోట్లతో చేపట్టిన సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఆధునీకరణ పనులు వచ్చే ఏడాది చివరి నాటికి పూర్తికానున్నట్టు తెలిపారు. రెతిఫైల్ బస్‌స్టేషన్, అల్ఫాహోటల్ మధ్య ఇరుకు రోడ్డుతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ రోడ్డు విస్తరణలోనూ చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# సేవాలాల్ సేనా పదవ ఆవిర్భావ దినోత్సవం

**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో బాచుపల్లి మండలం శ్రీ సేవాలాల్ మహారాజ్ మరియు జగదంబా దేవి మందిర ప్రాంగణంలో సేవాలాల్ సేన పదవ ఆవిర్భావ దినోత్సవం జెండా పండుగ అంగరంగ వైభవంగా సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామచంద్రనాయక్ నాయకత్వంలో జరిగింది సేవాలాల్ సేన ముఖ్య ఉద్దేశం రామచంద్రనాయక్ మాట్లాడుతూ భవిష్యత్తులో రాజ్యాధికారం కోసం విద్య, వైద్యం సమాన హక్కుల కోసం అణగారిన జీవితాల్లో వెలుగు నింపడం కోసం బడుగు, బలహీనవర్గాల సమాజం కోసం అట్టడుగున నివసిస్తున్నటువంటి బంజారా ప్రజలకు ప్రతి నిమిషం తోడునీడగా ఉంటూ సేవాలాల్ సేన గత 20 ఏళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ఉంది. ఈరోజు తెలంగాణ ఉమ్మడి పది జిల్లాల్లో సేవాలాల్ సేన సైన్యం చాలా బ్రహ్మాండంగా పనిచేస్తున్నటువంటి సందర్భంలో హక్కుల సాధన కోసం బంజారా నాయకులందరూ ఏక్ సాత్ ఏక్ జాత్ ఏక్ వాథ్ రాజ్యాధికారం కోసం పనిచేస్తూ సమాన న్యాయం జరిగేదాకా ఈ పోరాటం భవిష్యత్తులో సేవాలాల్ సేన బంజారా జాతి కోసం.బంజారా సేవాలాల్ సేన ఒక పార్టీగా కూడా నిర్మించబోతున్నాం బంజారా కుటుంబ సభ్యులు అందరూ ఈ సేవాలాల్ సేనకు తోడునీడగా ఉంటూ జెండా పండుగను ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సేవాలాల్ సేన కార్యకర్తలకు మరియు



త్రిసభ్య కమిటీ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షుల వారి మాట మేరకు ఈరోజు నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో సేవాలాల్ మహారాజ్ గారి మందిర సమీపంలో ఈరోజు జెండా పండుగ 10వ ఆవిర్భావ దినోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బంజారా సేవా సంఘం కమిటీ నాయకులు కొర్ర రాములు నాయక్, కేతావత్ హర్యానాయక్, మూడవథ్ పరమేష్ నాయక్, వర్త్య పాండు నాయక్, సంతోష్ నాయక్, ఎం రవి నాయక్, వినోద్ నాయక్, ఎస్ బాలాజీ నాయక్, కేతావత్ రమేష్ నాయక్ , రాజు నాయక్ , వీరన్న నాయక్, ఉపేంద్ర నాయక్, బంజారా సేవా సంఘం మరియు సేవాలాల్ సేన నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆపదలో అండగా నిలిచిన సత్య హరిచంద్ర

### జూపల్లి రాములు యాదవ్ సహకారంతో

### పాల్గొన్న మాజీ వైస్ ఎంపీపీ సాంబయ్య గౌడ్

**అక్షరవిజేత,చారకొండ:**ఆపదలో ఉన్నవారిక మండలంలో సత్య హరిచంద్ర పడేషన్ ఫౌండేషన్ అండగా నిలుస్తుందని బాధగోని సాంబయ్య గౌడ్ అన్నారు.చారకొండ మండలం చంద్రాయన్ పల్లి గ్రామం అంబేద్కర్ నగర్ కాలనీ కి చెందిన కోమండ్ల గెలువమ్మ ఇటీవల పక్షపాతంతో బాధపడుతూ నడవలేని దీన పరిస్థితిలో మంచానికే పరిమితమయ్యారు.విషయం తెలుసుకున్న అక్షర విజేత రిపోర్టర్ పల్లె వెంకటయ్య జూపల్లి సత్య హరిచంద్ర పౌండేషన్ చైర్మన్ రాములు యాదవ్ దృష్టికి తీసుకెళ్లగా,ఫౌండేషన్ ఆధ్వర్యంలో వెంటనే స్పందించి సోమవారం వీల్ చైర్ రాములు యాదవ్ సహకారంతో మాజీ వైస్ ఎంపీపీ కాంగ్రెస్ జిల్లా నాయకులు బాధగోని సాంబయ్య గౌడ్,మాజీ ఉప సర్పంచ్ సొప్పరి పర్వతాలు చేతుల మీదుగా వీల్ చైర్ బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ సత్య హరిచంద్ర ఫౌండేషన్ మండలంలోని ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి అండగా ఉంటూ,సహకారం చేస్తూ ముందుకు సాగుతుందని,ఫౌండేషన్ మరెన్నో సేవలు చేయాలని మండల ఫౌండేషన్ చైర్మన్ రాములు యాదవ్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో సత్య హరిచంద్ర పౌండేషన్ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు అంకిల ప్రశాంత్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాధగొని వీరయ్య గౌడ్,కాంగ్రెస్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు కోట్ర సురేష్,జమ్ములపుష్మాల్,కోట్ర వెంకటయ్య టెంట్,కోమండ్ల రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



# అభయ యాప్ గురించి ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించిన గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి

**అక్షర విజేత గజ్వేల్ :** ఆటోలో ప్రయాణించే మహిళల రక్షణకు అభయ యాప్ ప్రజ్ఞాపూర్ చౌరస్తాలో ఆటో డ్రైవర్లకు గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళిఅవగాహన కల్పించారు. మీ భద్రతే మా బాధ్యత అని ఆటో డ్రైవర్లకుట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి సూచించారు.గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆటోలో ప్రయాణించే మహిళల రక్షణ గురించి రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అభయ యాప్ ను రూపొందించడం జరిగిందని తెలిపారు. ముందుగా ప్రజ్ఞాపూర్ చౌరస్తా లో ఉన్న ఆటో డ్రైవర్లకు, మరియు గజ్వేల్ పట్టణంలో ఉన్న ఆటో డ్రైవర్ల అందరికీ అభయ యాప్ గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా సోమవారం ప్రజ్ఞాపూర్ చౌరస్తాలో ఆటో డ్రైవర్లకు అభయ యాప్ గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. త్వరలో గజ్వేల్, ప్రజ్ఞాపూర్ ఆటో డ్రైవర్లకు అభయ యాప్ ఉన్న స్టిక్కర్లు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఆటోలో ప్రయాణించే మహిళల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని సూచించారు.ప్రతి ఆటో డ్రైవర్ తప్పకుండా తన వాహనానికి ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. మరియు ఆటోలో పెద్దపెద్ద బాక్సులు పెట్టుకొని పాటలు పెట్టుకుంటూ ఇతరులకు ఇబ్బంది కలిగించ వద్దని సూచించారు. క్రమశిక్షణ గల డ్రైవర్ గా ప్రయాణికులతో మర్యాదగా మాట్లాడి గమ్యస్థానాలకు చేర్చడం ముఖ్యమని తెలిపారు. ఎవరైనా ఆటో డ్రైవర్లు మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లయితే చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి తగు చర్య తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, ట్రాఫిక్ ఏఎస్ఐ వెంకట్రాంరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ సాంబశివరావు, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిది చెక్కు అందజేత

**అక్షర విజేత గజ్వేల్:**సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి గ్రామానికి చెందిన గుర్రాల ఆంజనేయులు కు సోమవారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చిన 35000 రూపాయయాల చెక్కు ను మర్కుక్ మండల తాజా మాజీ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం,మాజీ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎర్రబాగు అశోక్,మాజీ ఉప సర్పంచ్ గుర్రాల స్వామి కలసి అందజేశారు.ఈ కార్యక్రమంలో చేబర్తి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గ్యార మల్లేశం,రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు జాలని బాల్ నర్సయ్య,మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ బబ్బురి రాములు గౌడ్,నాయకులు కొడకండ్ల సత్యనారాయణ,యువకులు కార్తీక్,అరుణ్, పాల్గొన్నారు.



# వేద బిల్డింగ్ మెటీరియల్స్ అండ్ సిమెంట్ షాప్ ప్రారంభం

**అక్షర విజేత గజ్వేల్ :**సిద్దిపేట జిల్లా మార్కుక్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన వేద బిల్డింగ్ మెటీరియల్స్ అండ్ సిమెంట్ షాప్ సోమవారం తాజా



మాజీ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం తాజా మాజీ వైస్ ఎంపీపీ మంద బాలరెడ్డి, తాజా మాజీ సర్పంచ్ అచ్చం గారి భాస్కర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత వ్యాపారంలో రాణించాలని, స్థానిక అవసరాలను బట్టి స్వయం ఉపాధి మార్గాలని అన్వేషించి ముందడుగు వేయాలని నూతనంగా ఏర్పాటు చేసిన వేద బిల్డింగ్ మెటీరియల్స్ అండ్ సిమెంట్ షాప్ యజమాని సురేష్ ను అభినందించి, వినియోగదారుల మన్నన పొందుతూ వ్యాపారాన్ని కొనసాగిస్తూ మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.

# నవరాత్రి వేడుకల్లో పాల్గొన్న అర్థం లక్ష్మణ్ దంపతులు



**అక్షర విజేత గజ్వేల్ :**సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి రామాలయంలో నెలకొల్పిన మట్టి గణపతి విగ్రహం మండపంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసిన మర్కుక్ మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి అర్థం లక్ష్మణ్ దంపతులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణపతి అనుగ్రహంతో అందరు బాగుండాలని పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి సంవత్సరం రామాలయంలో మట్టి గణపతి విగ్రహాన్ని నెలకొల్పడం జరుగుతుందని అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా ప్రత్యేకమైన మట్టి గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, గణపతి నవరాత్రి వేడుకలు పాములపర్తి లో అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఈ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

### డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి

**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం ములుగు మండల కేంద్రమైన ములుగు గ్రామానికి చెందిన బుడిగే రాజమ్మ గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం ఉదయం మృతి చెందింది.ఈ విషయం తెలుసుకున్న డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం 10000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, తూర్పుంటి లక్ష్మణ్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## అవాలతో కాళోజీ చిత్రాన్ని చిత్రించిన రామకోటి రామరాజు

తెలుగు భాషా మూల కారకులు కాళోజీ

ప్రజాకవి, పద్మవిభూషన్ కాళోజీ 110వ జయంతిని




పురస్కరించుకుని కాళోజీ నారాయణరావు చిత్రాన్ని అవాలను ఉపయోగించి అత్య అద్భుతంగా చిత్రించి సోమవారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షుల, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు.

ఈ సందర్భంగా మాట్లాడుతూతెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసిన ప్రజల మనిషి, తన కవిత్వంతో స్వరాష్ట్ర ఆకాంక్షలను రగిలించిన ప్రజాకవి కాళోజీ అన్నారు.అక్షర రూపం దాల్చిన ఓ సిరాచుక్క లక్ష మెదళ్ళకు కదలిక అంటూ చైతన్యాన్ని చిక్కగా చెప్పిన ప్రజాకవి కాళోజీ అన్నారు.పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా దేశానిది అన్న కాళోజీ మాటలు మర్చిపోలేనివి అన్నారు. తెలుగు భాషా దినోత్సవ మూల కారకులు కాళోజి అన్నారు.

## గ్రామాల అభివృద్ధికి నిధులు పెంచండి

మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి

**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:**గ్రామీణ ప్రాంతాలు మరింతగా అభివృద్ధి చెందాలంటే స్థానిక సంస్థలను బలోపేతం చేయాలని 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగారియాను



కేశంపేట మాజీ జెడ్పిటిసి విశాల శ్రవణ్ రెడ్డి కోరారు. సోమవారం ప్రజాభవన్ లో 16వ ఆర్థిక సంఘం చైర్మన్ తో పాటు సభ్యులు తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా గ్రామీణ స్థానిక సంస్థల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. పంచాయతీరాజ్ శాఖ ఆహ్వానం మేరకు సమావేశంలో పాల్గొన్నట్లు ఆమె తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల బలోపేతానికి ఆర్థిక సంఘం సభ్యులు సలహాలు సూచనలు కోరారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే నిధులు ఎంత అవసరమని, జనాభా ప్రతిపాదికన నిధులు కేటాయిస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. 2011 జనాభా ప్రతిపాదికన నిధులను కేటాయిస్తుండడంతో నిధులు సరిపోక గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి జరగడం లేదని ప్రణాళిక సంఘాన్ని కోరినట్లు ఆమె తెలిపారు..

## దర్మరక్షక్ సేన ఆధ్వర్యంలో అన్నదానం

**అక్షరవిజేత,గాంధారి:**గాంధారి మండల కేంద్రంలో ధర్మ రక్షక్ సేన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినా యక మండపం వద్ద సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ ఐ ఆంజనేయులు ధర్మ రక్షక్ సేన వినాయకమండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వ హించారు అలాగే అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పాల్గొన్నారు



### కాళోజీ మాటలను అమలు చేయడానికి

# పోరాడవలసిన బాధ్యత ప్రజలదే...!

ప్రాంతే తరుడు దోపిడీ చేస్తే ప్రాంతం దాకా తర్మదం..
ప్రాంతం వాడే దోపిడీ చేస్తే ప్రాణంతోనే పాతరేద్దాం"
పీడనకు గురైన సోయిలేని మనం కాళోజీ స్ఫూర్తితో అణచివేతను ప్రశ్నించాలి.

సామజిక రాజకీయ విశ్లేషకుడు ఉద్యమ నేత వడ్డేపల్లి మల్లేశం తో సీనియర్ జర్నలిస్ట్ ఆదిల్

**అక్షర విజేత హన్మకొండ జిల్లా బ్యూరో చీఫ్** పీడన దోపిడీ వంచన భారతదేశంలో సర్వత్ర కనపడుతున్న కొనసాగుతున్న అరాచక కృత్యాలు . ఇటీవల మణిపూర్లో ఒక వర్గంపై ప్రత్యేకంగా జరిగిన దాడులు, వాటికి పరాకాష్టగా నగ్నంగా ఊరేగించిన అరాచక దృశ్యాలు, నెలల తరబడి బయటికి రాకుండా ఉంచినటువంటి దుర్మార్గ పాలన, ఆ పాలనకు వంత పాడుతూ మౌనంగా ఉండి పోయిన కేంద్ర ప్రభుత్వం , అవిశ్వాసం ప్రకటిస్తే గాని మాటరాని ప్రధానమంత్రి ఇవన్నీ దేనికి సంకేతాలు? ఒక్కసారి ఆలోచించుకోవాలి దేశ ప్రజలు. సుమారు 17 లక్షల కోట్ల రూపాయల రుణ ఎగవేతదారులకు మాఫీ చేసిన కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా ప్రైవేటు పరం చేస్తూ ప్రజల ఆస్తులను కొల్లగొడుతూ భవిష్యత్తు భారతానికి రక్షణ లేకుండా చేస్తున్నటువంటి పాలన పరోక్షంగా దోపిడీ పీడన వంచన కాక మరేమవుతుంది ? ప్రభుత్వ పెద్దలతో పాటు కార్పొరేట్ శక్తులు, పెట్టుబడి భూస్వాములు, గుండాలు, నేరస్తులు, భూ కబ్జాదారులు ప్రత్యక్షంగా పరోక్షంగా పాత్ర పోషిస్తూ ఉంటే కాళోజీ మాటలను అమలు చేయాలంటే ఎక్కడ ప్రారంభించాలో ఎక్కడ ముగింపు చేయాలో ఎవరిని బోనులో నిలబెట్టాలో ప్రజా కోర్టులో శిక్షించాలో అర్థం కాని పరిస్థితిలో ప్రజలు ఆందోళనలో ఉన్నారు .

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చట్టసభలకు ఏనాడు రానటువంటి నాయకుడు కొన్ని మాసాల పాటు జైలు శిక్ష అనుభవించి నేరారోపణతో నేరస్తుడి గా ముద్ర పడినటువంటి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర పాలకుడుగా కొనసాగుతూ ఉంటే రాష్ట్రంలోని ప్రతిపక్షాలను ప్రజా సంఘాలను ఉద్యోగ సంఘాలను ప్రతిఘటించినటువంటి అన్ని వర్గాలను కూడా ఎక్కడికక్కడ అణచివేస్తున్న విధానం చూస్తే ఇది దోపిడీ వంచన కాదా? హక్కులను కాలరాస్తూ రాజ్యాంగానికి తీరని ద్రోహం తలపెడుతున్న పాలక పక్షాలను ఎక్కడి దాకా తరుముదాం? ఎక్కడ పాతర వేద్దాం? ఎవరు ముందుకు వచ్చి ఈ శిక్షను అమలు చేయాలి ? ఒక నేరస్థుడు రాష్ట్ర పాలకులుగా కొనసాగడానికి అనర్హుడే అయినప్పటికీ అనుమతించినటువంటి చట్టం, ఓట్లు వేసి గెలిపించినటువంటి ప్రజలు అతని అరాచకాలకు తిరిగి రీ కాల్ చేసే పరిస్థితి లేకపోవడం వలన దుర్మార్గ పాలన అనుభవిస్తున్నారు . నేరస్తుడు ఎవరైనా శిక్ష పడాల్సిందే నేరస్తులకు చట్టసభలు ఆలవాల0 కావడం ఆందోళనకరం. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉమ్మడి పరిపాలన సందర్భంగా పాలకుల యొక్క వివక్షత నేపథ్యంలో కాళోజీ మాట్లాడిన ఈ మాటలు కేవలం ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలకు మాత్రమే పరిమితం చేస్తే

కాళోజీ కేవలం రెండు రాష్ట్రాలకు మాత్రమే పరిమితమైన వాడవుతాడు . తన మాటల్లో ఎక్కడా కూడా తెలంగాణ ఆంధ్రప్రదేశ్ అనే ప్రస్తావన లేదు. అది రాష్ట్రాల సరిహద్దులకు దేశ సరిహద్దులకు కూడా ఆ మాటలను వర్తింప చేసుకోవచ్చు పాలకుల యొక్క తీరును బట్టి .దోపిడి, అణచివేత ,పీడన, నిరంకుశత్వం వైపు వ్యక్తులు సమూహాలు నేరగాళ్లు కార్పొరేట్ సంస్థలు పెట్టుబడిదారులు చివరికి పాలకులు ఎవరైనా పాల్పడితే వారందరికీ కూడా ఈ శిక్షను అమలు చేయవలసిందే

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాలన సందర్భంగా ప్రజల మధ్యన ఎలాంటి తారతమ్యాలు భేదాభిప్రాయాలు లేవు . రాష్ట్రానికి తెలంగాణ ప్రాంతానికి ఒకవేళ ద్రోహం జరిగినది అంటే దురాలోచనతో ఉన్న నాటి ఉమ్మడి రాష్ట్ర పాలకులు ఒక కారణమైతే, అందుకు సమ్మతించి తెలంగాణ ప్రాంత ప్రయోజనాలను తాకట్టు పెట్టినటువంటి తెలంగాణ ప్రజా ప్రతినిధులు కూడా నేరస్తులే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలకులను రాష్ట్రము నుండి తరిమి తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నామని కలలు కంటూ కాళోజి మాటలు నిజం చేసినామని సంబరపడుతున్న పాలకవర్గం తెలంగాణ రాష్ట్ర సమితి లేదా భారత రాష్ట్ర సమితి గత తొమ్మిదేళ్లలో తెలంగాణ రాష్ట్రానికి చేసిన మేలు ఏమిటో చెప్పవలసిన అవసరం ఉన్నది. ప్రాంతానికి చెందిన వాడే పాలకులు గా కొనసాగుతూ ఉద్యమంలో పని చేసిన వారు ప్రస్తుతం పార్టీలో కానీ మంత్రివర్గంలో కానీ లేకుండా ఎక్కడి వాళ్ళను అక్కడ తరిమివేసి ప్రశ్నించేవారు లేకుండా చేసుకొని తెలంగాణ ఉద్యమాన్ని అణచివేసినటువంటి ఆనాటి కొన్ని రాజకీయ పార్టీల నాయకులను బారాసాలో కలుపుకొని తెలంగాణ రాష్ట్ర పాలన కొనసాగిస్తుంటే బారాసా ఉద్యమ పార్టీ ఎలా అవుతుంది? బిఆర్ ఎస్ పరిపాలన ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా ఉన్నప్పుడు పరిపాలకులకు వేయవలసిన శిక్ష కాళోజీ ప్రకారంగా ఏమిటో ప్రజలు ఆలోచించుకోవాలి

–రాష్ట్ర సంపదను కొద్దిమంది పెట్టుబడిదారులకు మాత్రమే అప్పజెపుతున్న పాలనకు అనేక ఉదాహరణలు మనకు కనిపిస్తున్నాయి.

ఇచ్చిన హామీలు వాగ్దానాలు నెరవేర్చబడలేదు ప్రధానంగా రాష్ట్ర పాలనను దళితులకు అప్పగిస్తానని చేసిన హామీ మరిచి వంచనకు గురి చేసిన విషయం మనందరికీ తెలిసిందే . భూస్వాములు పెట్టుబడిదారులు వ్యవసాయం చేయకుండానే గు



ట్టలు అడవులు ఇండ్ల స్థలాలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు పేరున కోట్ల రూపాయలు కుమ్మరిస్తుంటే ఇది పేద ప్రజలను దోపిడీ చేసినట్లు కాదా? అనుత్పాదక రంగాలపైన కోటాను కోట్ల రూపాయలు వె చ్చించి ఉపాధి అవకాశాలను మెరుగుపరచక ,పేదరికాన్ని నిర్మూలించక, కాయిలా పడిన పరిశ్రమలను తెరిపించక , ఒక్క కొత్త పరిశ్రమ కూడా ప్రభుత్వ రంగంలో ప్రారంభించక కేంద్ర ప్రభుత్వాన్ని ప్రైవేటుపరం చేస్తున్నారని విమర్శించడంలో అర్థం ఉందా ? ఇది అమాయక ప్రజలను మరింత వంచనకు గు రి చేయడం కాదా – ఉద్యమ సమయంలో గుట్టలు, ప్రకృతి విధ్వంసాన్ని ఉమ్మడి రాష్ట్రంలో విమర్శించిన బారాస స్వరాష్ట్రంలో పాలకులు మంత్రులే గుట్టల విధ్వంసానికి పూనుకుంటూ ఉంటే ఇది దోపిడీ కాదా?పరిమితం చేయవలసిన మద్యపానాన్ని క్లబ్బులు పబ్బులు దా బా లను చట్టబద్ధం చేసి రాత్రి వరకు కొనసాగించేలా అనుమతించి బయటికి రాగానే డ్రంక్ అండ్ డ్రైవ్ పేరుతో శిక్షిస్తున్నటువంటి ద్వంద్వ విధానం ప్రజలను అవమానించడం కాదా ? 0.5 శాతం ఉన్నటువంటి సామాజిక వర్గం చేతిలో పాలన కొనసాగుతుంటే, ఐదు శాతం ఉన్నటువంటి అగ్రవర్ణం తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ చట్టసభల్లో ఊరేగుతూ ఉంటే, అన్ని రాజకీయ పార్టీల నాయకత్వం ఆధిపత్య కులాల చేతిలో ఉంటే ,60 శాతం ఉన్న బీసీ వర్గాలు మౌనంగా ఉండేలాగా బానిసలుగా తయారుచేసిన ప్రభుత్వ విధానం దోపిడీ కాకుండా మరి ఏమవుతుంది? బిఆర్ఎస్ ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలుగా రాష్ట్ర ప్రజానీకానికి చేస్తున్నటువంటి ద్రోహానికి అణచివేత పీడన వంచనకు ఐక్యత లేని ప్రజానీకం ఆకర్షణ పథకాలకు బానిసలుగా మారుతూ ఉంటే , కులాల పేరుతో సమీకరించి చట్టాన్ని పాలకులు ఉల్లంఘిస్తుంటే, బీసీ వర్గాలు ఇప్పటికీ ఆయా రాజకీయ పార్టీలలో తలవంచి బానిసలు గా జెండాలు మోస్తూ ఆత్మాభిమానాన్ని తాకట్టు పెడుతూ ఉంటే ప్రభుత్వం దోపిడీపీడిన చేయకుండా మరేం చేస్తుంది ?

కాలోజీ మాటలను నిజం చేయాలంటే ప్రాంతం వాళ్లే దోపిడీ చేస్తే ప్రాణాలతో పాతరేద్దాం అన్న మాటలకు పాలకులకు వేయాల్సిన శిక్షను ఖరారు చేయవలసింది ప్రజలే . ప్రజాస్వామ్యం విజయవంతం కావాలంటే జాగ రూకు లైన ప్రజావళి అవసరమని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ హెచ్చరిస్తే , ప్రజలు నిస్తేజంగా బానిసలుగా యాచకులుగా బతుకుతూ ఉంటే , మేధావులు మౌనంగా పాలకవర్గాల కొమ్ముకాస్తూ ఉంటే, విద్యావంతులు తమకేమీ పట్టనట్లు స్వార్థానికి ఒడిగడుతూ ఉంటే స్వరాష్ట్రంలో కూడా మనం పీడనకు గురవుతున్నాం భవిష్యత్తులో కూడా గురి కావలసినదే. రాష్ట్ర ఏర్పాటు అనేది ఒక బూటకం అది అధికారం కోసం ఆరాటపడినటువంటి నాటకం అని గ్రహించినప్పుడు మాత్రమే మన సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. తెలంగాణ ఉద్యమ సమయంలో దళితులు ఆదివాసీలు బహుజనులు ఆనాటి ఉద్యమ నాయకత్వాన్ని తెలంగాణలో మా వాటా ఏమిటి? అని అడిగినప్పుడు తెలంగాణ వచ్చిన తర్వాత చర్చించుకుందాం అని దాటవేసి ప్రజా సంఘాలను దారి మళ్లించి అందరి సహకారాన్ని తీసుకొని బారాస నాయకత్వంలో పాలన తెచ్చుకుంటే ఉమ్మడి రాష్ట్రంలో కంటే స్వరాష్ట్రంలో అణచివేత నిర్బంధం సాచివేత వైఖరి విద్యారంగం ఇతర ఇతర రంగాల ప్రైవేటీకరణతో రాష్ట్రం వెనుకబడి పోతుంటే ఇదంతా దోపిడీ కాదా? శిక్ష ఎవరికి వేద్దాం ? ఏ శిక్ష వేద్దాం ? తెలంగాణ అనే పదాన్ని వాడడానికి ఇష్టపడని వాళ్ళు, తెలంగాణ ఉద్యమంపై దాడులు చేసిన వాళ్లు నేడు రాష్ట్ర పాలన కొనసాగిస్తున్నారు. ఇంతకంటే దౌర్భాగ్యం దోపిడి ఇంకేమైనా ఉంటుందా ? అందుకే సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోవడం ద్వారా నేరం ఎక్కడున్నా శిక్ష పడాల్సిందే అనే రాజ్యాంగబద్ధ సూక్తి ప్రకారంగా మన హక్కులను కాపాడుకునే విషయంలో రాజీ లేకుండా పోరాడాలి. మన పోరాటంలో న్యాయబద్ధమైన డిమాండ్లు, నేరస్తులకు శిక్షలు , ఆకాంక్షల అమలు కోసం ఒత్తిడి చేయడానికి ప్రొఫెసర్ జయశంకర్ 2011లోనే హెచ్చరించినట్లుగా మరోసారి తెలంగాణ ఆత్మగౌరవ పోరాటాన్ని ఉద్యమాన్ని ప్రారంభించడమే మన ముందున్న కర్తవ్యం .ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం %ఎతీం% కు భిన్నంగా పాలన చేస్తేనే అర్థం వుంటుంది.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# అసిఫాబాద్ సీ హెచ్ సీ కార్మికులకు పెండింగులో ఉన్న వేతనాలు చెలించాలి

**ఏఐటియుసి కుమురం భీం జిల్లా అధ్యక్షుడు టి.దివాకర్ డిమాండ్**



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**కుమురం భీం జిల్లాలోని అసిఫాబాద్ సీ హెచ్ సీ హాస్పిటల్ లో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు, పేషంట్ కేర్ సెక్యూరిటీ సిబ్బందికి పెండింగ్ లో ఉన్న మూడు నెలల వేతనాలతో పాటు ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించి ఇతర సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ కుమరం భీమ్ జిల్లా అధ్యక్షులు టి దివాకర్ డిమాండ్ చేశారు సోమవారం రోజున అసిఫాబాద్ ఆసుపత్రిలోనో సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా టి దివాకర్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని నెలకు 12093 వేల రూపాయలు చెల్లించాల్సి ఉన్న తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని 3 నెలల నుండి కాంట్రాక్టర్ వేతనాలు చెల్లించాడం లేదని దీంతో కార్మికులు తమ కుటుంబాన్ని పోషించుకోలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు రాష్ట్రంలోని ఏ ఏరియా హాస్పిటల్ లో పనిచేసే పారిశుద్ధ కార్మికుల కైనా 15 వేల రూపాయల వేతనం ఇవ్వాలని అందులో పీఎఫ్ ఈఎస్ఐ కటింగ్స్ 3000 పోగా మిగిలిన 12090 రూపాయలు జీతాన్ని చేతికి ఇవ్వాల్సి ఉందన్నారు కానీ కాంట్రాక్టర్ చేతివాటం చూపించి ఆసుపత్రిలో లో పనిచేసే పారిశుద్ధ కార్మికులకు తక్కువ ఇవ్వటం బాధాకరం అన్నారు ఇప్పటికైనా అధికారులు పెండింగ్లో ఉన్న వేదనాలు చెల్లించే విధంగా కృషి చేయాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలను ఉదృతం చేస్తామని అన్నారుఈ కార్యక్రమంలో ఆసుపత్రి కార్మికులు మల్లేశు సత్తర్ మురళి గుణవంతరావ్ మమత తోపాటు తదితరులు పాల్గొన్నారు

# సుబ్రహ్మణ్యస్వామికి వెండి మయూరి కిరీటం బహుకరణ



**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** బోర్గం గ్రామంలోని శ్రీ సుబ్రహ్మణ్య స్వామికి భక్తుడు చింతకాయల రాజేందర్ 1.50 కిలో వెండితో కలిగిన నెమలి కిరీటం తయారు చేసి స్వామివారికి సమర్పించగా, ఈ కార్యక్రమాన్ని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ చేతుల మీదుగా సోమవారం జరిపించారు. మొదట ఆలయంలో ప్రతేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అర్చన, అభిషేకం అనంతరం మయూర కిరీటాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా సుబ్రహ్మణ్య స్వామికి బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ మనిషి ఎదుగుదలకు ఆధ్యాత్మికం ఎంతో అవసరమని "ఇటువంటి పూజా కార్యక్రమాలు మన సంప్రదాయాల గొప్పతనాన్ని గుర్తుచేస్తాయని, ఇది భక్తుల భక్తి, విశ్వాసం, సమర్పణకు ప్రతీక అని అన్నారు. ఆలయ అభివృద్ధి కేవలం భవనం మాత్రమే కాదు, భక్తుల ఆధ్యాత్మిక జీవితానికి మార్గదర్శనం, ఈ వెండి కిరిటం స్వామివారి పట్ల భక్తుల ప్రేమను ప్రతిబింబిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహణకు ప్రముఖ పాత్ర పోషించిన రాజేందర్ ఆయన అభినందించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు, బీజేపీ నాయకులు ఆనంద్, పవన్ ముందడ, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ వెంటనే నిర్ణయం వెల్లడించాలి...

**మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్..**

**అక్షర విజేత హన్మకొండ జిల్లా బ్యూరో చీఫ్** తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును స్పీకర్ వెంటనే విచారణ చేసి నిర్ణయం వెల్లడించాలి...అని ఏర్పాటు చేసిన వేలేకర్లసమావేశంలో బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు,బీఆర్ఎస్ బి ఫామ్ పై గెలిచి, పార్టీ మారిన నలుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్పై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు పై స్పీకర్ విచారణ చేసి త్వరగా నిర్ణయం తీసుకోవాలని మాజీ పార్లమెంట్ సభ్యులు బోయిన్పల్లి వినోద్ కుమార్ పేర్కొన్నారు.. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన శాసనసభ్యులు కడియం శ్రీహరి, దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు ల పై శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వద్ద ఉన్న పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగిందని.. సుదీర్ఘమైన చర్చల అనంతరం తెలంగాణ అత్యున్నత న్యాయస్థానం నాలుగు వారాల లోపు ఈ పిటిషన్ పై నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ ను ఆదేశించిందని అన్నారు ... బిఆర్ ఎస్ ఇచ్చిన పిటిషన్ పై స్పీకర్ గడ్డం వెంటనే స్పందించి 4 వారాల్లోపు చర్యలు తీసుకోవాలని .. లేనిచో హైకోర్టు మళ్లీ జోక్యం చేసుకోవాల్సి వస్తుందని అన్నారు.. 2004- 09 తాను హనుమకొండ పార్లమెంటు సభ్యుడుగా ఉన్న సమయంలో పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా పనిచేసిన అప్పటి ఎంపీ ఆలే నరేంద్ర గారిపై స్పీకర్ సోమనాథ్ చటర్జీ పిటిషన్ వేశామని గుర్తు చేశారు. పార్టీ మారిన సభ్యుల విషయంలో పార్టీల స్పీకర్లు నాన్చుడు ధోరణి తీరుతో తీర్పు ఆలస్యం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు . శాసన సభ్యులు గాని పార్లమెంట్ సభ్యులు గాని పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా ఓటు వేసిన పార్టీ మారిన అనహర్హత వేటువేయాలని 1985లో రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఇలాంటి స్పీకర్లు ఉంటారని అనుకోలేదని అన్నారు.



# విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు

**అక్షర విజేత ఏర్గట్ల :** మండల కేంద్రంలోని కేజీబీవి బాలికల గురుకుల పాఠశాలలో ఆర్.బి.ఎస్.కె ఆధ్వర్యంలో మొబైల్ జిల్లా వైద్య బృందం ఆద్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలు, వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు దృష్టిలోపం, అనారోగ్య సమస్యల నివారణ కోసం పరీక్షలు నిర్వహించినట్టు డాక్టర్ రాజేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు దృష్టిలోపం, అనారోగ్య సమస్యలు రాకుండా తగు జాగ్రత్తలు పాటించాలని వైద్యులు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎస్.ఓ సంధ్య మాట్లాడుతూ విద్యార్థులకు దృష్టిలోపం రాకుండా ఉండడానికి ఆకుకూరలు క్యారెట్స్ పాలు లాంటి ఆహారం ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యంగా ఉండాలంటే వైద్యులు సూచించిన విధంగా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



# గాంధారి ఆర్య వైశ్య సంఘంలో పూజలు

**అక్షరావిజేత ,గాంధారి:** వినాయక చవితి సందర్భంగా గాంధారి వైశ్య సంఘంలో భారీగణపతి తో పాటు వెండి



గణపతికి పంచామృతాలతో పూజలు వేద బ్రాహ్మణులచే సంఘ సభ్యులందరూ భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు ఇలాగే తొమ్మిది రోజులు నవరాత్రులు గణపయ్య పూజలందుకుంటారని రోజు సాయంత్రం అల్పార కార్యక్రమం చివరి రోజు మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందని బెజగం సంతోష్ బొంపల్లి రాజులు తాటి మధుసూదన్ తాటి విశ్వేశ్వర్ తాటి లింగం పత్తి శ్రీధర్ పత్తి లక్ష్మీకాంత్ తాటి దినేష్ కుమార్ కొక్కొండ మహేశ్వర్ తదితరులు సంఘసభ్యులు తెలియజేశారు

# 11న అండర్-19 టేబుల్ టెన్నిస్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని ఆఫిసర్స్ క్లబ్ లో ఈ నెల 11న నిర్వహించే జిల్లా స్థాయి అండర్-19 టేబుల్ టెన్నిస్ క్రీడా పోటీలలో పాల్గొన దలచిన పాఠశాల, జూనియర్ కళాశాల స్థాయి విద్యార్థిని, విద్యార్థులు హాజరు కావాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపూడి



రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలకు నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లా విద్యార్థిని విద్యార్థులు బోనోఫైడ్ తో హాజరు కావాలని తెలిపారు.

# తప్పుడు పోస్టులు పెడితే కేసులు

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**జైనూర్ ఘటన నేపథ్యంలో సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు, మతాల మధ్య విభేదాలను సృష్టించేలా పోస్టులు చేస్తే కఠిన చర్యలు తప్పవని కాగజ్ నగర్ సీఐ



శంకరయ్య హెచ్చరించారు. ఆయన మాట్లాడుతూ.. సోషల్ మీడియా వేదికగా ఏ వర్గం వారైనా తప్పుడు పోస్టులు పెడుతూ అసత్య ప్రచారాలు, అవాస్తవాలు, వ్యక్తిగత దూషణలు చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమన్నారు. వారిపై కేసులు నమోదు చేస్తామని సీఐ పేర్కొన్నారు.

# రాష్ట్ర పద్మశాలి సంఘ అధ్యక్షునికి సన్మానం

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు వల్లకాటి రాజ్ కుమార్ ను కాగజ్ నగర్ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు దాసరి వెంకటేశ్ సన్మానించారు. ఇటీవల ఎన్నికల్లో ప్రజాస్వామ్యబద్ధంగా రహస్య బ్యాలెట్ ద్వారా గెలుపొందారని అన్నారు. కార్యక్రమంలో పట్టణ గౌరవ అధ్యక్షుడు గడదాసు నారాయణ, తదితరులు ఉన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక

## గణేష్ మండపం నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలి

అగ్నిమాపక శాఖ సిబ్బంది...

అక్షరవిజేత, దేవరకొండ టౌన్దేవరకొండ పట్టణంలో



ఏర్పాటుచేసిన గణేష్ మండప నిర్వహకులు అగ్ని ప్రమాదాలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సోమవారం అగ్నిమాపక సిబ్బంది సూచించారు. మండపలు వెదురుతడకలు, వస్త్రాలతో అలంకరణ చేసిన ప్రదేశాలలో నూనె దీపాలు, విద్యుత్ పరికరాలు ఎప్పటికప్పుడు చూసుకోవాలని, బాణసంచా నిల్వ చేయవద్దని, అందుబాటులో ఇసుక ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్, గిరిజన్ రెడ్డి, పవన్ కుమార్, పరబ్రహ్మం పాల్గొన్నారు.

## తెగిన ఉట్లవాగు వంతెన.. నిలిచిన రాకపోకలు



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-కొమురంభీం జిల్లా ఆసిఫాబాద్ మండలంలోని రౌట సంకేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పాత రౌట గ్రామ ఉట్లవాగు సోమవారం కురుస్తున్న వర్షానికి ఉదృతంగా ప్రవహిస్తుంది దీంతో వాగుపై నిర్మించిన తాత్కాలిక వంతెన కొట్టుకుపోయి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి వాగు దాటే ప్రయత్నం చేయవద్దని పోలీసులు గ్రామస్తులకు సూచించారు

## కాళోజీకి ఘననివాళులు అర్పించిన శశిధర్ రెడ్డి

అక్షరవిజేత,పాపన్నపేటతెలంగాణ తెలుగు సాహిత్య



వైతాళికుడు శ్రీ కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా సోమవారం హైదరాబాదులోని బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి, రాష్ట్ర బ్రీవరిస్ మాజీ చైర్మన్ దేవి ప్రసాద్, రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు పల్లా రాజేశ్వరావు, దాసోజు శ్రవణ్ తదితరులు ఘన నివాళులు అర్పించారు.

## 15న నాగ్పూర్-సికింద్రాబాద్ మధ్య వందేభారత్

అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-నాగ్పూర్-సికింద్రాబాద్ మధ్య సెప్టెంబరు 15న వందేభారత్ ఎక్స్ప్రెస్ రైలును ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. 2 నగరాల మధ్య 578కి. మీ దూరాన్ని ఈ రైలు 7. 15 గంటల్లోనే చేరనుంది నాగ్పూర్లో ఉ. 5 గం. కు బయల్దేరి మ. 12. 15 గం. కు సికింద్రాబాద్ చేరుకోనుంది తిరుగు ప్రయాణంలో మ. 1. గం. కు సికింద్రాబాద్లో బయల్దేరి రా. 8. 20 గం. కు నాగ్పూర్ చేరుకోనుంది కాజీపేట్ రామగుండం బల్లార్ష చంద్రాపూర్ సేవాగ్రామ్ స్టేషన్లలో ఆగుతుంది

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కాళోజీ నారాయణ రావు 110వ జయంతి వేడుకలు..

అక్షరవిజేత, దేవరకొండ టౌన్దేవరకొండ పట్టణంలోని స్థానిక లైబ్రరీలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కాళోజీ నారాయణ రావు 110వ జయంతి వేడుకలు ఘనంగా జరిగినాయి. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.కాళోజీ జీవితం తెరిచిన పుస్తకం లాంటిది. నిజాం నిరంకుశత్వం, బానిసత్వానికి, అణిచివేతకు, అరాచాలకు ప్రజలు బలైనట్టు కలం తోటి కవితలు,పాటలకు తో జనాలను చైతన్యపరిచిన వ్యక్తి తెలంగాణ ఉద్యమంలో సాహిత్యాన్ని తెలియపరచి ఉద్యమాన్ని ఉద్ధృతం చేసి చైతన్య పరిచిన వ్యక్తి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో శాసనమండలి సభ్యులుగా పని చేశారు. నేటి యువత సమాజము ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని కోరారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ శారద ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చోల్లేటి భాస్కరాచారి, రిటైడు ఉద్యోగుల సంఘం



కార్యదర్శి అంకం చంద్రమౌళి,స్వర్ణకార సంఘం రాష్ట్ర కార్యదర్శి కూరెళ్ళ కృష్ణ చారి, బీసీ మహిళా అధ్యక్షురాలు చేరిపల్లి జయలక్ష్మి, గౌరోజు బ్రహ్మచారి, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు తూటుపల్లి శ్రీనివాసులు, వడ్డెర సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఇరగ దిండ్ల కృష్ణ, లైబ్రరీ ప్రెసిడెంట్ శారద తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా కవి కాళోజీ 110వ జయంతి వేడుకలు

అక్షర విజేత పాల్వంచ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణ పరిధిలోని బీ.సి.యం. రోడ్ నందు గాల ఎస్సి – బాయ్స్ హాస్టల్ నందు కాళోజీ నారాయణరావు. చిత్రపటానికి పూల మాలలు వేసివాళ్ళ నడిపించిన.కటుకూరి అక్షయ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు కటుకూరి శేఖర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తన యావజ్జీవితాన్ని తెలంగాణకు అంకితంచేసిన ప్రచాకవి కాళోజీ అని తెల్లని కాగితంపై నల్లని అక్షర సేద్యం చేస్తూ అన్యభాషలు గాల్లో కొట్టుకు పోకుండా తెలుగు భాష గొప్పతనం తెలియజేస్తూ. పుటుక నిది చావు నిది బ్రతుకంత దేశనిది అని చాటి చెప్పిన మహొన్నత వ్యక్తి కాళోజీ నిజాం నిరంకుశ పాలనపై సిరా చుక్కలతో నిప్పు కనిక లాంటి రచనలు రాస్తూ యువకులను తెలంగాణ ప్రత్యక్ష ఉద్యమము వైపు నడిపించిన ప్రజా కవి కాళోజి ఆంధ్ర పాలకూల వివక్ష వల్ల ఆగమవుతున్న తెలంగాణ కోసం మళ్లీ తన కలంతో నిప్పు రవ్వ లాంటి కవితలను రాసి లక్షల మెదళ్లను కదిలిస్తు ప్రత్యేక తెలంగాణ పై తన గళాన్ని తెలంగాణ ప్రజలకు వినిపిస్తూ ఉద్యమ బాట పట్టాడు కాళోజీ అందరి బాధ చూసుకుంటూ ఇదే నా గొడవ అంటూ కడవరకు సమర గీతికను పూరిస్తూ తన అక్షర గలముతో కవితలు రాస్తూ ఉవ్వెత్తున ఎగిసిపడ్డ నిప్పు కానికల్లగా రచనలకు అందించిన విశ్వ మానవ విశాల హృదయుడు కాళోజీ నారాయణరావుకి కేంద్ర ప్రభుత్వం వారు వెంటనే భారతదేశ అత్యున్నత పురస్కారం అయినటువంటి భారతరత్న అవార్డు ఇవ్వాలని. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము వారు కాళోజీ నారాయణరావుకి. భారతరత్న అవార్డు ఇవ్వాలని. తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము తరుపున సిఫారస్సు లేఖను భారత ప్రభుత్వానికి సిఫారసు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తేల్లూరి వెంకన్న రాము నవీన్ కుమార్ సతీష్ కుమార్ ప్రవీణ్, వీరభద్ర%శీ% కిరణ్ కుమార్ అన్వేష్కుమార్, నాగేశ్వరావు నారాయణ తదితరులు పాల్గొన్నారు,



## మండల నూతన పి ఆర్ టి యు కార్యవర్గ సమావేశం

కార్యక్రమంలో పాల్గొన్న వివిధ మండలాల అధ్యక్షులు

అక్షర విజేత గజ్వేల్ :మర్కుక్ మండలం లోని ప్రాథమికోన్నత పాఠశాలలో నూతన పి ఆర్ టి యు సర్వసభ్య సమావేశంలో మండల పిఆర్టియు అధ్యక్షులు రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా పిఆర్టియు అధ్యక్షులు శశిధర్ శర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి హాజరు అయ్యారు. అనంతరం పి ఆర్ టి యు ను ఉద్దేశించి మాట్లాడుతూ మర్కుక్ కొత్త మండలం అయినప్పటికీ సిద్దిపేట జిల్లాలో ప్రథమ స్థానంగా మరియు మిగతా మండలాలతో సమానంగా ఉపాధ్యాయులు ఐక్యమత్యంగా ఉన్నారని అన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు శశిధర్ శర్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల విద్య పట్ల సిద్దిపేట జిల్లా తెలంగాణ లో మొదటి స్థానంలోకి తీసుకురావడానికి కృషి చేస్తామని అన్నారు. అనంతరం పిఆర్టియు మండల అధ్యక్షుడిగా రేపల్లి



శ్రీనివాసరావును, మండల ఉపాధ్యక్షురాలు ఎస్ సంధ్యారాణిని, ప్రధాన కార్యదర్శిగా తుమ్మ కుమార్, అసోసియేట్ అధ్యక్షుడిగా పి శ్రీనివాస్, కార్యదర్శులు మధు,భూజాత, ఆర్గనైజ్ కార్యదర్శి కృష్ణ భూపతిరెడ్డి, బ్రహ్మయ్య ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల పిఆర్టియు అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ భాష దినోత్సవ వేడుకలు

అక్షర విజేత గజ్వేల్ప్రజా కవి కాళోజి నారాయణ 111వ. జయంతిని పురస్కరించుకొని ఎర్రవల్లి గ్రామంలో ని యువకులు సోమవారం ఆయనకు నివాళులర్పించారు. తెలంగాణ యాస, భాష, తొలి దశ మలిదశ ఉద్యమాల్లో పాల్గొని మూడు తరాలకు స్ఫూర్తినిచ్చిన మహనీయుడు కాలోజి నారాయణరావు ఆయనను ఈ సందర్భంగా స్మరించుకోవడం హర్షించదగ్గ విషయమని రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ సెంట్రల్ అధ్యక్షులు తుమ్మ కృష్ణ అన్నారు. సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామం లో ఈ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు కమ్మరి బాలరాజు



మాట్లాడుతూ. మన ప్రాంతం వాడు కాకపోయినా తెలంగాణ ఉద్యమానికి దిక్సూచిగా నిలిచిన మహానీయుడు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ కు. కెసిఆర్ లాంటి నాయకులకు స్ఫూర్తినిచ్చి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లిన మహనీయునికి నివాళులర్పించడం ఎంతో సంతో దాయకమని అన్నారు . ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు సిహెచ్ కృష్ణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గిసు మల్లేశం, సలేంద్రం కొమురయ్య, యాదగిరి, రవి, సిహెచ్ నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే విద్యాలయంలో కాలోజీ జయంతి

**అక్షర విజేత,నారాయణఖేడ్ :** తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకోవడం కోసం తన రచనలతో ప్రజలను చైతన్యపరిచి ప్రజాకవిగా బిరుదు గాంచిన కాలోజీ 88వ జయంతి వేడుకలను నారాయణఖేడ్ పట్టణంలోని జూకల్ శివారులో గల మహాత్మ జ్యోతిబాపూలే విద్యాలయంలో లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలర్పించారు. అనంతరం ప్రిన్సిపల్ శ్రీను మాట్లాడుతూ తెలంగాణ భాష,యాస ప్రాధాన్యత కోసం అలు పెరగని పోరాటం చేసిన వీరుడని, వివిధ రంగాల్లో ఉత్తరదైన శైలిలో ప్రజలను జాగృతం చేయడంలో కాళోజి ముందు వరుసలో ఉంటారన్నారు. అక్షరూపం దాల్చిన సిరా చుక్క లక్ష్యం మెదలకు కదలికని నిరూపించారన్నారు. కార్యక్రమంలో ఏటీపీ ప్రతిభ, టీచర్లు స్టూడెంట్స్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

### టిపిటీఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షుడు సంగయ్య



**అక్షరవిజేత,పాపన్నపేట** రెండు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల జిపిఎఫ్ పార్టీ ఫైనల్స్, లోన్లు, మెడికల్ బిల్లులు, సరెండర్ లీవ్ ల బిల్లులువెంటనే చెల్లించాలని టీపీటీఎఫ్ మెదక్ జిల్లా శాఖ అధ్యక్షులు సంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన విలేఖరులతో మాట్లాడుతూ డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేసి, విద్యావ్యవస్థను బలోపేతం చేయాలని, పెండింగ్ లో ఉన్న నాలుగు కరువు బత్యాలను వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ యాదగిరి, రాష్ట్ర కౌన్సిలర్ హీరాలాల్, కొత్తపల్లి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు సురేందర్ గౌడ్, నాగసానిపల్లి ప్రధాన ఉపాధ్యాయులు రామ్ కిషన్, జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్, నజీరుద్దీన్, మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బాలరాజు ,రమేష్ జిల్లా నాయకులు విక్రమ్ గౌడ్, సుబ్బారావు, అనిల్ కుమార్ లు పాల్గొన్నారు.

## మహారాజులను సన్మానించిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**అక్షర విజేత,నారాయణఖేడ్ :** నారాయణఖేడ్ పట్టణంలోని స్థానిక డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి నివాసంలో సోమవారం మహారాజు స్వగృహానికి రావడం జరిగింది. ఈ సందర్భంగా నగర్ మహారాజ్ శంకరి భారతి మహారాజ్ ని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు మహారాజ్ ని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుండేరావు , సంగారెడ్డి,అంజిరెడ్డి. హరిలాల్, శ్రీనివాస్ రెడ్డి, కిషన్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత



**అక్షర విజేత,నారాయణ ఖేడ్ :** నారాయణఖేడ్ మండల పరిధిలోని కిషన్ నాయక్ తండకు చెందిన రత్న బాయ్ కి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి సోమవారం అందించారు. ఈ కార్యక్రమం లో పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు శాఖను ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యం.

### పోలీస్ గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి కృషి.

### హెూం గార్డ్ కుటుంబాలకు ఆర్థిక భరోసా.

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ వెల్లడి.



**అక్షర విజేత, నల్లగొండ బ్యూరో :** పోలీసు శాఖను ప్రజలకు మరింత చేరువ చేయడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 40 మంది ఫిర్యాదు దారుల నుంచి ఆయన ఫిర్యాదులను స్వీకరించారు. అంతే కాకుండా ఫిర్యాదులు సమర్పించిన ఫిర్యాదు దారులతో ఆయన నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఏదైనా భూ సమస్యలు, ఫైనాన్స్ సంబంధిత సమస్యలు ఉంటే చట్ట పరంగా చూసుకోవాలని అన్నారు. కాగా ఈ రోజు వచ్చిన ఫిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన రావడం జరిగిందని ఆయన వివరించారు. అంతే కాకుండా ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదు దారునికి పోలీసు శాఖపై భరోసా, నమ్మకం కలిగించాలని సూచించారు. ఎవరైనా చట్ట వ్యతిరేకమైన చర్యలు చేస్తూ, శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే అట్టి వారు ఎంతటి వారైనా వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందు పరుస్తూ నిత్యం పర్యవేక్షిస్తున్నట్లు ఆయన వివరించారు. ఇదిలా వుండగా జిల్లాలో పనిచేస్తున్న హెూం గార్డ్ ల సంక్షేమం కొరకు పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని ఆయన ఉద్ఘాటించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలో పనిచేస్తున్న 26 మంది హెూం గార్డ్ లకు వారి పిల్లలు చదువుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి మెరిట్ స్కాలర్షిప్ లు, పిల్లల పెళ్ళిలకు ఆర్థిక సహాయం, మెడికల్ రియంబర్స్మెంట్, మరియు విది నిర్వహణ లో మరణించిన హెూం గార్డ్ కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని ఈ సందర్భంగా ఆయన అందజేశారు. విధి నిర్వహణతో పాటు హెూం గార్డ్ ల సంక్షేమం కొరకు ఎల్లపుడూ కృషి చేస్తామని, వారి కుటుంబాలకు పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. విధి నిర్వహణలో క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, యస్.బి డీఎస్పీ రమేష్, ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, హెూం గార్డ్ ఆర్.ఐ. నరేష్ మరియు హెూం గార్డ్స్ పాల్గొన్నారు.

# ఎంపీ సురేష్ కుమార్ శే ట్కర్ కృషితో నిరుపేద కుటుంబానికి ఐదు లక్షల చెక్కు అందజేత



**అక్షర విజేత,నారాయణఖేడ్ :** జహీరాబాద్ నియోజికవర్గం న్యాల్కల్ మండల్ అమ్రాబాద్ గ్రామానికి చెందిన బేగరి రవీందర్ తండ్రి రాంచందర్ 06-09-024 రోజున అధిక వర్షం తో సౌట వాగు రావడం తో వాగు దాటే సమయంలో కొట్టుకోపోయి మృతి చెందడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ జిల్లా కలెక్టర్ తో మాట్లాడి తక్షణమే మృతుడి కుటుంబానికి 5 లక్షల ఆర్థిక సహాయం అందించాలనికోరారు. సానుకూలంగా స్పందించి తక్షణ సహాయం క్రింద 5 లక్షల చెక్కను ఎమ్మార్వో భూపాల్ మృతుడి కుటుంబానికి అందించడం జరిగింది.ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి చరవాణి లో ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ మాట్లాడుతూ ప్రభుత్వం పరంగా అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శ్యామ్ రావు, నారాయణఖేడ్ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి ఉమ్మడి బాల్కొండ అంతర్ పాఠశాలల క్రీడలు

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన బాల్కొండ మండల ప్రభుత్వ పాఠశాలలో అంతర్ పాఠశాలల క్రీడా పోటీలు ఈనెల 02 నుండి జరగాల్సి ఉండగా భారీ వర్షాల వలన వాయిదా వేయడం జరిగిందని, దాంతో ఈ నెల 10న నిర్వహిస్తున్నట్లు బాల్కొండ మండల విద్యాధికారి బట్టురాజేశ్వర్ సోమవారం తెలిపారు. దీనిని గమనించి షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 10న డ్యాన్సులో పాల్గొనే విద్యార్థులకు డ్యాన్స్ పర్ఫార్మెన్స్ ఉంటుందని, తదానంతరం 10:45 నిమిషాలకు మార్చ్ ఫస్ట్ ఉంటుంది ఆయన తెలిపారు. భోజనం తర్వాత కబడ్డీ, వాలీబాల్, కోకో, సబ్ జూనియర్, జూనియర్స్ బాల, బాలికల క్రీడా పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఆయా మండలాల్లోని ఆయా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం, పిఈటి లు, క్రీడ పోటీల్లో పాల్గొనే విద్యార్థులను తీసుకు రాగలరని విద్యాధికారి బట్టురాజెశ్వర్ కోరారు. కబడ్డీ క్రీడల్లో పాల్గొనే క్రీడాకారుల యొక్క బరువు 14 సంవత్సరాల బాలికల యొక్క బరువు 48 కేజీలు, 14, సంవత్సరాల బాలురు51, కిలోల బరువు, కలిగి ఉన్న విద్యార్థుల కొలతలు తీసుకుని క్రీడల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. అదేవిధంగా 17 సంవత్సరాల బాలబాలికలు బాల, బాలికలు 55 కిలో బరువు ఉండాలని అట్టివారిని క్రీడల్లో అనుమతినిస్తారని ఆయన తెలిపారు. అంతర్ పాఠశాలల క్రీడలు విజయవంతమయ్యేలా ప్రతి ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన కోరారు. అంతర్ పాఠశాలల క్రీడలకు క్రీడ మైదానాలు సిద్ధం చేశామని ఆయన పేర్కొన్నారు.



## మోర్తాడ్ లో కాళోజి జయంతి వేడుకలు

అక్షర విజేత, మోర్తాడ్ : సాహిత్యంతో ప్రజలను చైతన్యం చేసి ప్రజల్లో నిలువెత్తు స్ఫూర్తిని నింపిన మహనీయుడు కాళోజి నారాయణరావు అని మోర్తాడ్ ఉద్యమ కారుల సంఘం అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు కొనియాడారు. సోమవారం మోర్తాడ్ లో తెలుగు ప్రజాకవి కాళోజి నారాయణరావు 111వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా కవి కాళోజీ నారాయణరావు తన కవితలతో తెలుగు ప్రజలను తట్టి లేపి, తెలుగు భాష ప్రావీణ్యాన్ని తెలియజేసిన మహానీయుడని వారన్నారు. ముందుగా ప్రజాకవి కాళోజి నారాయణరావు చిత్రపటానికి జ్యోతిని వెలిగించి, పూలమాలలు, వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లూరి రాజారాం, బాబురావు, ఎం.గంగాధర్, పలువురు పాల్గొన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# భూమిని అక్రమంగా పట్టా చేసిచ్చిన జుక్కల్ మండల రెవెన్యూ అధికారులు

అక్షర విజేత, మోర్తాడ్ : కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని, జుక్కల్ మండలంలో గల కౌలస్ గ్రామానికి చెందిన హిమబిందు తన భర్త పిల్లలతో సోమవారం జుక్కల్ లోని రెవెన్యూ కార్యాలయం వచ్చేసి తల్లి తండ్రులకు చెందిన వ్యవసాయ భూమిని తమకు వారసురాలుగా పట్టా చేయాల్సిన అధికారులు, తమ సొంత పెద్దనాన్న గైని పోచయ్యతో కుమ్మక్కై జుక్కల్ రెవెన్యూ అధికారులు తమకు తెలియకుండానే తమ తల్లిదండ్రుల భూమిని అక్రమంగా పట్టా చేశారని హిమబిందు కుటుంబ సభ్యులు జుక్కల్ మండల రెవెన్యూ అధికారులకు విన్నవించారు. సొంత పెద్దనాన్న తోపాటు రెవెన్యూ అధికారులు ముడుపులు తీసుకొని వారసులైన తమ కుటుంబానికి తీరని మోసం చేశారు అని బాధిత్రాలు స్థానిక ఎమ్మార్వోకు రోధిస్తూ విన్నవించుకున్నారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లా జుక్కల్ మండలంలోని కౌలాస్ గ్రామంలో తమ తల్లిదండ్రులకు ఎక్కడ మూడు గంటలకు భూమి ఉందని, ఇందులో ఐదుగుంటల వరకు కౌలస్నాల కోసం ప్రభుత్వం తీసుకొని, అప్పట్లో తమకు ఎన్ని వేల నష్టపరిహారం ఇవ్వడం జరిగిందన్నారు. తమ తల్లిదండ్రులు మృతి చెందారని, దీంతో తమ పెద్దనాన్న గైని పోచయ్య, తమకు తెలియజేయకుండానే రెవెన్యూ



అధికారులకు కుమ్మక్కై తమ భూమిని పట్టా చేస్తున్నారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. రెవెన్యూ అధికారులు తమ పెద్దనానతో కుమ్మక్కై అక్రమంగా పట్టా చేసిన భూమిని రద్దుచేసి, వారసులైన తమ భూమిని తమకు పట్ట చేసి ఇవ్వాలని స్థానిక జుక్కల్ తాసిల్దార్ కు విన్నవించారు. దీంతో స్పందించిన తాసిల్దార్ గతంలో ఎరువాలుగా లాభాన్ని పిలిపించి మాట్లాడడం జరిగిందని, పొరపాటు జరిగి ఉంటే మళ్లీ ఇరు వర్గాలను పిలిపించి మాట్లాడి న్యాయం చేస్తానని హిమబిందు కుటుంబ సభ్యులకు జుక్కల్ తాసిల్దార్ హామీఇచ్చారు.

# సాంఘిక సంక్షేమ మహిళ గురుకుల డిగ్రీ కళాశాలలో కాళోజి జయంతి వేడుకలు

అక్షర విజేత, ఆర్మూర్ : ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళ గురుకుల డిగ్రీ కళాశాలలో సోమవారం కాళోజి జయంతిని పురస్కరించుకుని తెలంగాణ భాష దినోత్సవ వేడుకలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.చంద్రిక, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.సుజాత, అధ్యాపక బృందం, విద్యార్థినిలు కాళోజి చిత్రపటానికి జ్యోతిని వెలిగించి, పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ భాష యాస యొక్క ఘనతను చాటి చెప్పిన మహనీయుడు కాళోజి అని వారు విద్యార్థులకు సూచిస్తూ కొనియాడారు. తెలంగాణ భాష విలక్షణమైన ఉచ్చారణతో కూడి ఉందని, అందర్నీ ఆకు ఆకట్టుకునే లాగా ఉంటుందని పేర్కొన్నారు. కాలేజీ పురస్కారాన్ని ఈ సంవత్సరం నల్లిమెల్ల భాస్కర్ తెలంగాణ పదకోశం రచించిన రచనకు రాష్ట్ర ప్రభుత్వం ఆయనను సత్కరించిందని అన్నారు. ప్రతి విద్యార్థిని విద్యుత్ తో పాటు రచనల్లో సైతం రాణించాలని విద్యార్థినిలకు వారు తెలియజేశారు.




# ప్రైవేట్ హాస్పిటల్స్ పైన చర్య తీసుకోవాలి

**ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న పట్టించుకోని అధికారులు**

**సిపిఐ డివిజన్ కార్యదర్శి ఆనంద్**

అక్షర విజేత,నారాయణఖేడ్ : నారాయణఖేడ్ పట్టణం లోని ప్రవేట్ హాస్పిటల్లో విచ్చలవిడిగా డబ్బులు వసూలు చేస్తున్న ప్రైవేట్ హాస్పిటల్స్ వాటి పైన చర్య తీసుకోవాలని సిపిఐ డివిజన్ కార్యదర్శి ఆనంద్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గంలో ప్రవేట్ హాస్పిటల్ సామాన్య ప్రజలు వెళ్లాలంటే ఇబ్బందిగా మారిందన్నారు. ఇప్పటికీ అనేక హాస్పిటల్లో పేషెంట్లు చనిపోతుంటే అధికారులు మటుకు పట్టించుకోవడం లేదన్నారు. వాటిపైన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. టెస్టుల పేరుతో అనేకమంది విచ్చలవిడిగా డబ్బులు వసూలు చేస్తుందన్నారు. అలాంటి దానిపైన కూడా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. పేద ప్రజల నుండి అధికంగా డబ్బులు వసూలు చేస్తున్న ప్రైవేట్ హాస్పిటల్ పై చర్య తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. డిఎంహెచ్వో నామ మాత్రం తనిఖీలు చేస్తున్నారు తప్ప వాటిపైన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నరు.ఇప్పటికే నారాయణఖేడ్ నియోజకవర్గంలో హాస్పిటల్లో రోజు ఒక హాస్పిటల్లో ఏదో సందర్భంలో మరణిస్తున్న అధికారులు మట్టుకు పట్టించుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రైవేట్ హాస్పిటల్ లో పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చిరంజీవి పుప్పాల అశోక్, గణపతి, రాము, అశోక్, గణపతి, తదితరులు పాల్గొన్నారు.




# అవార్డు అందుకున్న మోర్తాడ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.పెద్దన్న

అక్షర విజేత, మోర్తాడు : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ టి.పెద్దన్న హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో సీఎం చెతుల మీదుగా ఉత్తమ అధ్యాపకునిగా అవార్డు పొందినందున సోమవారం డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం, మహిళా అధ్యాపకులు, విద్యార్థులు కాళోజి జయంతి వేడుకలను పురస్కరించుకొని మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాలలో విద్య అభ్యసించే విద్యార్థులు తమ అధ్యాపకులు బోధించే విద్యను బట్టి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన కోరారు. ఈ సన్మాన కార్యక్రమం సందర్భంగా అధ్యాపక బృందం, మహిళా అధ్యాపక బృందం మాట్లాడుతూ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.పెద్దన్న, మోర్తాడ్ ప్రభుత్వ కళాశాలకు ఉత్తమ అధ్యాపక బృందం అవార్డు అందుకొని రాష్ట్రస్థాయిలో గుర్తింపు తీసుకురావడం గమనర్హమని వారు కొనియాడారు.




# గోవింద్ పెట్ సొసైటీ పరిధిలో 179 రైతులకు రుణమాఫీ

అక్షర విజేత, ఆర్మూర్ : ఆర్మూర్ నియోజకవర్గంలోని గోవింద్ పెట్ గ్రామంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో గల రైతులకు మూడవ విడత రుణమాఫీ



అయినటువంటి 57 మంది రైతులకు, కొత్తగా మొత్తం మూడు విడతలు కలిపి 179 మంది రైతులకు గాను 1,37,41,000 రూపాయల రుణాలు ఇవ్వడం జరిగిందని గోవింద్ పెట్ సొసైటీ చైర్మన్ బంటు మహిపాల్ సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తూర్పు రాజు, డైరెక్టర్లు లక్కారం సాగర్, కాశిరెడ్డి శ్రావణ్, దార్ల పెద్ద గంగారం, ఏఈఓ అధికారిణి గంగాజల, సీఈఓ బొడ్డు రమేష్, సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన టీపీసీసీను కలిసిన ఎమ్మెల్యే నాయిని..

అక్షర విజేత కాజిపేట్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ 4వ అధ్యక్షులుగా నూతనంగా నియమించబడిన ఎమ్మెల్సీ, బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన



హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వారితో పాటు టీపీసీసీ కార్యదర్శి ఇ.వి. శ్రీనివాస్ రావు,పులి అనిల్, ఉన్నారు,నూతన అధ్యక్షుడి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరింత పటిష్టం చేయాలనీ,అన్ని వర్గాల ప్రజలను కలుపుకుంటూ పార్టీ కార్యాచరణ ముందుకు వెళ్ళాలని ఎమ్మెల్యే కోరుకున్నారు.

# ఐటీఐ ప్రవేశాలకు దరఖాస్తు ఆహ్వానం

అక్షరవిజేత హన్మకొండ జిల్లా బ్యూరో చీఫ్ దరఖాస్తు కు ఈ నెల 20 చివరి గడువు.... రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐల్లో ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్ ట్రేడ్లలో శిక్షణ పొందేందుకు మూడవ దఫా భర్తీ అనంతరం మిగిలిన సీట్లను నాలుగో విడుతలో భర్తీ చేయడం కోసం ఈనెల 20వ తేదీ ఉ.11 లోగా వెబ్ సైట్ ఆసక్తిగల అభ్యర్థులు అన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని హన్మకొండ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ సక్రు నేడోక ప్రకటనలో తెలిపారు.రోజువారీ మెరిట్ జాబితా ప్రకారం సీట్ల కేటాయింపు ఉంటుందని ప్రభుత్వ /ప్రైవేట్ ఐ టి ఐలో 4వ దఫా వాక్ ఇన్ అడ్మిషన్ ల కోసం కూడా ఈ నెల 20వ తేది ఉ.11లోగా దరఖాస్తు చేయవచ్చని లేదా సంబంధిత ఐ టి ఐ కళాశాలలో రిజిస్ట్రేషన్ ఫారం పొంది అందులో సూచించిన ధృవ పత్రాలు జతపరచి భౌతికంగా అందజేయాలని, గతంలో దరఖాస్తు చేసుకున్నవారు దరఖాస్తు చేసుకోనవసరం లేదని, కొత్తవారు మాత్రమే దరఖాస్తు చేసుకుంటే సరిపోతుందని ప్రిన్సిపల్ సక్రు ప్రకటనలో తెలిపారు.

# భద్రకాళి ఆలయంలో చోరీ

అక్షర విజేత హన్మకొండ బ్యూరో చీఫ్ అమ్మవారికి అలంకరణ నిమిత్తం చీరను కట్టించిన భక్తురాలు హెడ్ కానిస్టేబుల్ రమ.మరుసటి రోజు అమ్మవారి దర్శనానికి వెళ్లిన భక్తురాలు.చూడగానే అమ్మవారికి అలంకరించిన చీర కనిపించకపోవడంతో ఆందోళన చెందిన భక్తురాలు.. అనంతరం ఆలయ అధికారులను అడిగితే నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చారంటూ ఆవేదన వ్యక్తం చేసిన భక్తురాలు..పదివేల రూపాయల విలువ గల చీర కావడంతో ఎవరో అపహరించి ఉంటారనిప్రకటనలో తెలిపారు, సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

అక్షర విజేత

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దీప్ దాస్ మున్షిని సన్మానించిన పిసిసి అధ్యక్షులు



**అక్షర విజేత, ఆర్మూర్ :** నూతన పిసిసి అధ్యక్షులుగా నిజాంబాద్ జిల్లాకు చెందిన మహేష్ కుమార్ గౌడ్ నియమితులైనందున సోమవారం ఆయనతో పాటు పలువురు మంత్రులు పొన్నం ప్రభాకర్, ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నాయకులు పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రాజధానిలోని ప్రజా భవన్ లో తెలంగాణ రాష్ట్ర పార్టీ ప్రత్యేకకాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నాయకురాలు దీప్ దాస్ మున్షిని స్వయంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి, శాలువలు వేసి ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నాయకురాలు దీప్ దాస్ మున్షితో సమావేశమై కొద్దిసేపు ముచ్చటించి, రాష్ట్ర పరిస్థితులను వివరించి, వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వ్యక్తి పై కేసు నమోదు



**అక్షరవిజేత,గాంధారి:** గాంధారి మండలం పెద్ద పోతంగల్ గ్రామంలో గైని భూమవ్వ అనే మహిళ ను అదే గ్రామానికి చెందిన అంజని విఠల్ అనే వ్యక్తి మాయ మాటలు చెప్పి తన ఇంటికి తీసుకెళ్లి ఆమె దగ్గర ఉన్న 1000/- రూపాయలు లాక్కొని ఆమె చంపేసి ఆమె మెడలో ఉన్న బంగారాన్ని కూడా లాక్కుందాం అని ఆమెను అతని ఇంట్లో తాడుతో ఉరి పెట్టగా ఆమె అరవగా చుట్టుపక్కల వాళ్ళు వచ్చి ఆమెను కాపాడి ఆసుపత్రి కి తీసుకోని వచ్చినారు. ఫిర్యాదిరాలు భూమవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనైనది

## 27న సికింద్రబాద్ లో గోడ పత్రుల ఆవిష్కరణ

**అక్కడ విజేత, ఆర్మూర్ :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం



6వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ నెల 27న రాష్ట్ర రాజధాని అయిన సికింద్రాబాద్ లోని హరిహర కళాభవన్ లో ఉద్యమకారులకు హరిహర ఆత్మీయ ఘన సన్మానం కార్యక్రమ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల సంక్షేమ సంఘం, చిమా శ్రీనివాస్, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కన్వీనర్ బి. దేవారం, తెలంగాణ ఉద్యమనేత కొక్కెర భూమన్న, మాదిగ సంఘాల యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని, ఉద్యమకారులను గుర్తించటానికి ఒక కమిటి వేయాలని వారు డిమాండ్ చేసారు. ఉద్యమ కారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించండి

**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



**అక్షర విజేత హన్మకొండ జిల్లా బ్యూరో చీఫ్** ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రజావాణి కార్యక్రమంలో వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్, ఇతర అధికారులు వినతులను స్వీకరించారు. ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సంబంధిత శాఖల ఉన్నతాధికారులను చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజల నుండి 92 దరఖాస్తులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్, డాక్టర్ నారాయణ, ఇతర జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెలో చిరస్మనీయుడు కాళోజి

**- జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య**



అక్షర విజేత హన్మకొండ జిల్లా బ్యూరో చీఫ్ కాళోజీ నారాయణరావు రచనలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు. సోమవారం కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని నక్కలగుట్ట కాళోజీ సెంటర్ వద్ద వారి విగ్రహానికి కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డితో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాకవి శ్రీ కాళోజీ నారాయణరావురచనల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో కీలకపాత్ర పోషించిన కాళోజీ చిరస్మరణీయులని అన్నారు. కాళోజి రచనలు ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేస్తాయని అన్నారు. శ్రీ కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర భాషా సాస్కృతిక దినోత్సవంగా ప్రకటించడం జరిగిందని, మహనీయులు శ్రీకాళోజీనారాయణ రావు జ్ఞాపకంగా వారి జయంతిని భాషా సాస్కృతిక దినోత్సవంగా ప్రకటించడం వారికి సముచిత స్థానంకల్పించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అక్షరం ద్వారా లక్షల మందిని కదిలింప చేయవచ్చనే ఆయన ఆలోచనను నేటితరం యువత స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ కోరారు. కూడా చైర్మన్ వెంకటరామిరెడ్డీ మాట్లాడుతూ సమాజానికి సంబంధించిన ఏ సమస్యకైనా స్పందించి సగటు మనిషితరపున నిలబడి నేనున్నానని ధైర్యం చెప్పిన ఒక ఆత్మవిశ్వాసం, ఒక ఆత్మగౌరవం.ఏ ఆలోచనధోరణికి చెందినమనిషైనా గౌరవించిన అరుద్కైన వ్యక్తి శ్రీకాళోజీ నారాయణరావు అని అచ్చమైన మనిషికి నిర్వచనం కాళోజీ నారాయణరావు. వారి కవితలు సగటు మనిషిని అన్యాయంపై పోరాడేలా చేస్తాయని తెలిపారు. అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక స్పృహ, అవగాహన కార్యాచరణ - మిషన్ పరివర్తన లక్ష్యాలు.

**నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి.**




**అక్షర విజేత, నల్లగొండ బ్యూరో :** సామాజిక స్పృహ, అవగాహన కార్యాచరణ - మిషన్ పరివర్తన లక్ష్యాలు అని నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మత్తు వ్యతిరేక ఉద్యమం మిషన్ పరివర్తన లో భాగంగా సోమవారం నల్లగొండ రూరల్ అన్నారెడ్డి గూడెం గ్రామంలో మహాత్మా జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాలలో డ్రగ్స్, సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత జటిలమైన ఈ సామాజిక రుగ్మత నివారణలో కీలక భాగస్వాములైన విద్యార్థులకు అవగాహన కల్పించడం ఆవశ్యకం అన్నారు. సామాజిక స్పృహ కలిగి విద్యార్థులు సత్ప్రవర్తనతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని కాంక్షించారు. మత్తు పదార్థాలు యావత్ భారతదేశ యువతను నిర్వీర్యం చేస్తున్న దృష్ట్యా విద్యావంతులు పరిపూర్ణ అవగాహన కలిగి తోటి వారితో పాటు గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సామాజిక సమస్యను రూపుమాపడంలో విద్యార్థులు యువత భాగస్వామ్యం చొరవ కీలకం అన్నారు. నేడు యువత సైబర్ అడిక్షన్ తోపాటు సైబర్ క్రైమ్ కు బాధితులుగా మారుతున్న అనేక ఉదంతాలు విద్యార్థులకు వివరించారు. సాంకేతికతను వినోదానికి విధ్వంసానికి కాకుండా అభివృద్ధికి వినియోగించడంలో జాగరుకుతా వహించాలన్నారు. వ్యసనాలకు దూరంగా ఉంటూ భవిష్యత్తుని ఉన్నతంగా ఆదర్శవంతంగా మలచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం సహాయ ఆచార్యులు డా లక్ష్మల మధు, రూరల్ ఎస్సై సైదా బాబు, కళాశాల ప్రిన్సిపాల్ మహేష్, బాడిగల శ్రవణ్, తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జెడ్‌పిహెచ్‌ఎస్‌లో తెలంగాణ భాషా దినోత్సవం వేడుకలు



**అక్షరవిజేత,చొప్పదండి:** చొప్పదండి మండలంలోని జెడ్ పి హెచ్ ఎస్ రుక్మాపూర్ పాఠశాలలో కాళోజి నారాయణరావు జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఇట్టి సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసుపు నూరి శ్రీధర్ మాట్లాడుతూ కాళోజి నారాయణరావు సేవలను కొనియాడారు నిజాం కాలంలోని రజాకారులపై మరియు ఆంధ్ర ఆంధ్ర పెత్తందారులకు వ్యతిరేకంగా రాసిన కవితలను తెలియజేశారు తెలంగాణ రాష్ట్ర సాధన కొరకై తాను చేసిన కృషిని కొనియాడారు ఇకార్యక్రమంలో గట్టు శ్రీవాణి సముద్రాల అంజయ్య సంఘంభట్ల సురేందర్ మాధవరపు శారద బండపల్లి మల్లికార్జున్ సుంకే ఉమాదేవి సీఆర్పీలు రమేష్ సురేందర్ విద్యార్థులు పాల్గొన్నారు

అక్షర విజేత

# విద్యార్థినిలు ఏ సమస్య ఉన్న నిర్భయంగా ఫిర్యాదు చేయండి

**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి**
కళాబృందం చే విద్యార్థులకు అవగాహన సదస్సు.మహిళల భద్రతయే..మా మొదటి ప్రాధాన్యత. నిర్మల్ షీ టీం పోలీస్విద్యార్థినిలు భద్రతకు సంబంధించి ఏ సమస్య ఉన్న నిర్భయంగా ఫిర్యాదు చేయండి.సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ విద్యార్థి దశనుండే ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలి.మహిళలు వేధింపులకు గురైనట్లు అయితే షీ టీమ్ నెంబర్ 8712659550 లేదా డయల్ 100 కు పిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు.మహిళల,విద్యార్థినిల భద్రతకు సంబంధించి ఏ సమస్య ఉన్న నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని,మహిళ భద్రతయే పోలీస్ శాఖ మొదటి ప్రాధాన్యత అని,విద్యార్థిని విద్యార్థులు సోషల్ మీడియాకి దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా షీ టీమ్ ఇంచార్జ్ అధికారి ఎస్ఐ పెర్సిస్ ఈ రోజు నిర్మల్ పట్టణం లోని రాంనగర్ లోగల ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థులకు షీ టీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మహిళ రక్షణ,



షీ టీమ్స్,ఈవ్ టీజింగ్ ,పొక్సో ,సైబర్ క్రైమ్స్, ఇతర అంశాలపై అవగాహన కల్పించారు జిల్లా కళబృందం వారిచే నాటక రూపంలో వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పెర్సిస్ ఎస్ఐ, షి టీం సిబ్బంది, కళాబృందం సిబ్బంది మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు

# తన జీవితాన్ని తెలంగాణ కు త్యాగం చేసిన గొప్ప వ్యక్తి ప్రజా కవి కాళోజీ.

**జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి.**

**అక్షర విజేత, నల్లగొండ బ్యూరో :** పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా దేశానిదని" నినదించడమే కాకుండా తన జీవితాన్నంతటినీ తెలంగాణకు త్యాగం చేసిన గొప్ప వ్యక్తి ప్రజాకవి కాళోజి నారాయణరావు అని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర భాషా దినోత్సవం సందర్భంగా ఆయన ప్రజాకవి కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళోజి నారాయణరావు తన రచనల ద్వారా ప్రజలలో రాజకీయ, సాంఘిక చైతన్య స్ఫూర్తిని కలిగించారని, స్వతంత్ర ఉద్యమంలో నే కాకుండా, తెలంగాణ ఉద్యమంలో పాల్గొని జైలుకు సైతం వెళ్ళాడని అన్నారు. 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో సైతం ఆయన పాల్గొన్నారని, అలాగే గ్రంధాలయోధ్యమం, స్వాతంత్ర్యోధ్యమం, సత్యాగ్రహోధ్యమం లో పాల్గొన్నారని తెలిపారు. అంతేకాకుండా ఆంధ్ర ప్రదేశ్ శాసనమండలి సభ్యుడిగా ఎన్నికై ప్రజలకు సేవలు అందించారని,



తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షునిగా పనిచేశారని, నిజాం నిరంకుశ పరిస్థితులను ఎండగట్టిన ధీరుడు కాళోజి నారాయణరావు అని ఆయన కొనియాడారు. కాళోజి నారాయణరావు రచించిన "నా గొడవ" తో పాటు అనేక రచనలు చేశారన్నారు. అలాంటి మహనీయుని స్పూర్తిగా తీసుకొని ముందుకు నడవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ రాజ్యలక్ష్మి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దీపక్ తివారి**

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:**-ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దీపక్ తివారి అన్నారు సోమవారం జిల్లాలోని సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాల వసతి గృహాన్ని ఆకస్మికంగా సందర్శించి పరిసరాలను పరిశీలించి వసతి గృహంలో జ్వరంతో బాధపడుతున్న 8 మంది విద్యార్థులను సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య అధికారి డా. అనూష ను ఆదేశించారు ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారాన్ని అందిస్తూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా చూడాలని కాచి చల్లార్చి వడపోసిన నీటిని త్రాగాలని వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలని వీటిని తీసుకునే ముందు తప్పనిసరిగా చేతులను శుభ్రపరచుకునే విధంగా విద్యార్థులకు



అవగాహన కల్పించాలని తెలిపారు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై ఎల్లప్పుడూ పర్యవేక్షిస్తూ అవసరమైన వైద్య సేవలు అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు ఈ కార్యక్రమం లో మండల తహసిల్దార్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి డివిజనల్ పంచాయతీ అధికారి సాంఘిక సంక్షేమ శాఖ ప్రాంతీయ అధికారి కళాశాల ప్రిన్సిపల్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్

**అక్షర విజేత పటాన్చెరువు** బీరంగూడ లో ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బీరంగూడ లోని వడ్డెర యూత్ గణేష్ వారు ఏర్పాటుచేసిన గణనాధుని అమీన్పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని నరసింహ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీరంగూడ లోని వడ్డెర యూత్ గణేష్ కమిటీ ఆధ్వర్యంలో గణనాధుని ఏర్పాటు చేసి ఆహ్వానించిన ఉత్సవ కమిటీకి ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ ఆ గణనాథుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం కమిటీ నిర్వాహకులు మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ ను గణేష్ ఉస్తవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర యూత్ గణేష్ కమిటీ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణికి 109 ఫిర్యాదులు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 109 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్ నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజాభవన్ ప్రజావాణి 11వ తేదీకి వాయిదా...

తెలంగాణ ప్రభుత్వం ప్రజల అర్జీలను స్వీకరించేందుకు ప్రతీ మంగళవారం, శుక్రవారం మహాత్మ జ్యోతిబా పూలే ప్రజాభవన్, బేగంపేట, హైదరాబాద్ నందు రాష్ట్ర స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని బుధవారం (ఈ నెల 11వ తేదీ)కు వాయిదా వేసిందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. మహాత్మ జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో తేదీ 10.09.2024, మంగళవారం రోజున 16వ కేంద్ర ఆర్థిక సంఘంతో ముఖ్యమైన సమావేశాలు నిర్వహిస్తున్న కారణంగా, మంగళవారం జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తేదీ 11.09.2024 బుధవారానికి వాయిదా వేశారని అన్నారు. కావున అర్జీదారులు ఈ మార్పును గమనించి, తేదీ.10.09.2024 మంగళవారంకు బదులుగా, తేదీ.11.09.2024 బుధవారం నాడు హైదరాబాద్ లోని ప్రజాభవన్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ సూచించారు.

# ఘనంగా కాళోజి నారాయణరావు జయంతి



**అక్షర విజేత, నిజామాబాద్ సిటి** : నగరంలోని ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయంలో ప్రజా కవి కాళోజి నారాయణరావు జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయ గ్రంథపాలకులు పట్టెం మధు మాట్లాడుతూ తెలంగాణ భాషను యాసలోని మాధుర్యాన్ని తన రచనలతో ఎలుగెత్తిచాటిన ప్రజాకవి కాళోజి నారాయణరావు అని కోనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది పాఠకులు పాల్గొన్నారు.

# వ్యక్తి పై కేసు నమోదు

**అక్షరవిజేత,గాంధారి:** గాంధారి మండలం పెద్ద పోతంగల్ గ్రామంలో గైని భూమవ్వ అనే మహిళ ను అదే గ్రామానికి చెందిన అంజని విఠల్ అనే వ్యక్తి మాయ మాటలు చెప్పి తన ఇంటికి తీసుకెళ్లి ఆమె దగ్గర ఉన్న 1000/- రూపాయలు లాక్కొని ఆమె చంపేసి ఆమె మెడలో ఉన్న బంగారాన్ని కూడా లాక్కుందాం అని ఆమెను అతని ఇంట్లో తాడుతో ఉరి పెట్టగా ఆమె అరవగా చుట్టుపక్కల వాళ్ళు వచ్చి ఆమెను కాపాడి ఆసుపత్రి కి తీసుకోని వచ్చినారు. ఫిర్యాదిరాలు భూమవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనైనది

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక

# ప్రజల భాష కాళోజీ కవిత

**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :** ప్రజల భాషలో సాహిత్య సృష్టి ప్రజా చైతన్యానికి దోహదపడుతుందని ప్రజా కవి కాళోజి "నా గొడవ" పుస్తకం చదివితే అర్థమవుతుందని హరిదా రచయితల సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్ అన్నారు. సోమవారం సాయంత్రం కేర్ డిగ్రీ కళాశాలలో సంస్థ ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ భాషా దినోత్సవం కాళోజీ జయంతిని నిర్వహించారు. కాళోజి జయంతిని పురస్కరించుకొని ఆయన రాసిన నా గొడవ లోని కవితల్ని హరిదాసభ్యులు పఠించి కాళోజికి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు నరాల సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రతి ఇంటిలో కనబడి పెద్దమనిషి లాగా కాళోజి కవిలోకానికి దిశా నిర్దేశం చేస్తాడని అన్నారు. ??ఈ కార్యక్రమంలో మల్లవరపు చిన్నయ్య, పోతులూరి లక్ష్మణ్, ప్రసిద్ధ గాయకుడు సిర్ప లింగం, నక్షత్రం సత్యనారాయణ స్వామి, కొయ్యడ శంకర్, కొమిరిశెట్టి నాగరాజు సందేశ్ తదితరులు పాల్గొని కాళోజీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.




## బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ని కలిసిన పిసిసి అధ్యక్షులు

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రాష్ట్ర రాజధని



హైదరాబాద్ లో మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని నూతన పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. పిసిసి అధ్యక్షునితో పాటు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు ఏబి శ్రీనివాస్, మెండోరా మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యంరెడ్డి పాల్గొన్నారు.

## మహిళపై మరో మహిళా దాడి

**అక్షర విజేత హన్మకొండ బ్యూరో చీఫ్** ఎంజీఎం ఆస్పత్రిలో పేషంట్ కేర్ విభాగంలో పనిచేస్తున్న సుమలత అనే మహిళపై అదే విభాగానికి యూనియన్ లీడర్ వ్యవహరిస్తున్న అలకుంట్ల రాజమ్మ దాడి..జరిపిన సంఘటన సోమవారం రోజున చోటుచేసుకుంది,అందరూ చూస్తుండగానే సుమలత అనే మహిళ ను గొలుసులతో కట్టేసి దాడికి పాల్పడిన రాజమ్మ..ఎంజీఎంలో ఉద్యోగం పెట్టించింది నేనే కాబట్టి నాకు నెల నెల మామూలు ఇవ్వాలంటూ దాడి చేస్తున్న క్రమంలో బాధిత మహిళ సెల్ ఫోన్ పగలగొట్టి తీవ్రంగా గాయపర్చినట్లు ప్రకటనలో తెలిపారు గాయపడిన మహిళ వరంగల్ మట్టెవాడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తునట్లు తెలిపారు

## కే ఎల్ ఆర్ కు బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆహ్వానం



**అక్షర విజేత మహేశ్వరం** మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ గణనాథుడి ఉత్సవ కమిటీ మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి,కి ఆహ్వానం పలికింది. ఈనెల 12న సాయంత్రం 6 గంటలకు ఐటీ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబును తీసుకుని ప్రసిద్ధ బాలాపూర్ గణపయ్యను దర్శించుకుంటామని కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ కళ్లెం నిరంజన్ రెడ్డికి కేఎల్ఆర్, తెలిపారు.వినాయక ఉత్సవాల్లో ఖైరతాబాద్, బాలాపూర్ విఘ్నేశ్వరులు ప్రపంచ ప్రసిద్ధి గాంచాయని... దశాబ్దాలుగా వాటి విశిష్ట తగ్గకుండా ఉత్సవ కమిటీ కాపాడుకోవడం చాలా గొప్ప విషయం అన్నారు కేఎల్ఆర్.ఈ కార్యక్రమంలో బాలాపూర్ బ్యాంకు చైర్మన్ పెంటారెడ్డి, మహేశ్వరి జయంత్ కుమార్, శశిధర్ రెడ్డి, నర్రారి గౌడ్, సుధాకర్ రెడ్డి, రాఘవరెడ్డి సహా పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# టిపిసిసి అధ్యక్ష్యుడు మహేష్‌ను సన్మానించిన
## కందుకూరు మండల నాయకులు

**అక్షర విజేత మహేశ్వరం**బీసీ బిడ్డకు పట్టం కట్టినందుకు కాంగ్రెస్ అగ్ర నాయకత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సహా ముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు, ఎన్ ఎస్ యు ఐ నుంచి పీసీసీ అధ్యక్షుడి గా ఎదిగిన మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.సామాన్యులకు పట్టం, అన్ని వర్గాలకు సమ న్యాయం చేసేది... జరిగేది ఒక్క కాంగ్రెస్ పార్టీలోనే అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో,మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, మాజీ మండలం అధ్యక్షులు సభవత్ కృష్ణా నాయక్, మండల్ కోఆర్డినేటర్ యండి అఫ్జల్ బేగ్, మండలం సీనియర్ నాయకులు, సరికొండ పాండు,యండి ఖాజామొనొద్దీన్,బుక్క పాండురంగ రెడ్డి, సరికొండ జగన్, వరికుప్పల బాబు, నాగిళ్ళ రవి,విస్లావత్ శ్రీను నాయక్ , మిగడి శేఖర్, యండి రహీస్, శేఖర్, కృష్ణా, జాపాల బలరాం ఇంద్రకంటి రాకేష్ గౌడ్ కందుకూరు గ్రామ అధ్యక్షులు గాదె కుమార్ తదితరులు పాల్గొనరు,



# అక్రమార్కుల పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి.

**అక్షర విజేత, నల్లగొండ బ్యూరో :** జీవో 59 పేరుతో ప్రభుత్వ ఆస్తులను అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్న జర్నలిస్టులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ లకు సోమవారం హౌసింగ్ సొసైటీ సభ్యులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో జరిగిన జర్నలిస్టుల సమావేశంలో టీయూడబ్ల్యూజే ( ఐజేయు ) నల్లగొండ జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ... దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ సభ్యులకు సీఎం రేవంత్ రెడ్డి భూమి పట్టాలు అందజేశారని, ఇక రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల్లో పని చేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలపై దృష్టి సారిస్తున్నారని, ఈ మేరకు ఇప్పటికే నల్లగొండ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల విషయమై ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని తెలిపారు. అంతే కాకుండా అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించామన్నారు. అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వ విధివిధానాలు రాగానే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. గతంలో 59 జీవో అడ్డుపెట్టుకొని తప్పుడు నివాస పత్రాలు, నకిలీ ఇంటి నెంబర్లు , నకిలీ బిల్లులు పెట్టి కోట్ల రూపాయల విలువచేసే ప్రభుత్వ భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్న జర్నలిస్టులు మరియు ఇతర వ్యక్తులపై చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు




చేయాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి లకు వినతి పత్రం అందజేయడం జరిగిందని, సదరు విషయాలను వారు రెండు రోజులలో పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సొసైటీ సభ్యులు దోసపాటి సత్యనారాయణ, కిరణ్ రెడ్డి, అశోక్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సివిఆర్ రాము, మాధురి యాదగిరి, పంచలింగం, గోలి విజయ్ కుమార్, మల్లేష్ యాదవ్, జుబేర్ హైమద్, అతిక్ హైమత్, అంజద్ ఖాన్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు దోటి శ్రీను, కెమెరామెన్లు శంకర్, వెంకట్, నరేందర్, ఎస్ ఎన్ డి ఏ జిల్లా అధ్యక్షులు పిట్టల రామకృష్ణ, వెనమల రమేష్ బాబు, అశోక్, నరసింహా స్వామి, జాజాల కృష్ణ, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# పి .సి.సి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కు సన్మానం

**అక్షరవిజేత ఏర్గట్ల:** బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఈ రోజు పీసీసీ నూతన అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శివనోళ్ళ శివకుమార్ హైదారాబాద్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివన్నోల్ల శివకుమార్, రంగు అనిల్ గౌడ్, పాలేపు నర్సయ్య, పడిగెల ప్రవీణ్, వై.శ్రీనివాస్ రెడ్డి, ముత్యాల రాములు, చరణ్ గౌడ్, వాక మహేష్ మరియు నియోజక వర్గ నాయకులూ పాల్గొన్నారు.



అక్షర విజేత
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక





# వరద బాధితులకు అన్న దానం

**జనాలు కష్టాల్లో ఉన్నారంటే చాలు స్పందించే మానవత్వం**
**గల వ్యక్తి విజేత దినపత్రిక చైర్మన్ డాక్టర్ అనిల్ కుమార్**
**భవానిపురం అన్నా క్యాంటీన్లో మూడు రోజులు**
**అన్నదానం ఏర్పాటు**
**చేసిన అక్షర విజేత జాతీయ దిన పత్రిక**
**చైర్మన్ అండ్ చీఫ్ ఎడిటర్ డాక్టర్ అనిల్ కుమార్**

అక్షరవిజేత,మైలవరం, విజయవాడ రూరల్ ప్రతినిధి:ఆకాల భారీ వర్షాలు, కుంభవృష్టి వలన కృష్ణానది, మునేరు, బుడమేరు ముప్పేట దాడి చేయడంతో మైలవరం నియోజకవర్గంలో సగానికి పైగా గ్రామాలు చిగురుటాకులా వణికిపోగా ప్రజలు జలదిగ్బంధంలో చిక్కుకుపోయారు.వారం రోజుల పాటు నడుములోతు వరద నీటిలోనే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ జీవనం సాగిస్తున్న నేపథ్యంలో అక్షరవిజేత జాతీయ దిన పత్రిక చైర్మన్ అండ్ చీఫ్ ఎడిటర్ డాక్టర్ అనిల్ కుమార్ స్పందించారు.మైలవరం నియోజకవర్గ ప్రజల కోసం నేనున్నానంటూ, భవానిపురం అన్నా క్యాంటీన్లో మూడు రోజులు పాటు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ రాత్రింబవళ్ళ వరద ప్రభావిత ప్రాంతాల్లోనే ప్రజల ఆహారానికి ఇబ్బంది పడకూడదని, తన వంతు సాయం చేశాను అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో అక్షరవిజేత విలేకరులు, బృందం పాల్గొన్నారు.





# తెలుగు రాష్ట్రాల్లో వానల భయం

హైదరాబాద్, సెప్టెంబర్ 9, బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం భారత వాతావరణ శాఖ అంచనాలకు తగ్గట్టుగానే ఒడిశాలోని పూరీ దగ్గర ఉదయం 11:30 గంటలకు తీరం దాటింది. దీని ప్రభావం రాష్ట్రంలో మరో 24 గంటల పాటు ఉంటుందని వాతావరణ అధికారులు వెల్లడించారు. వాయుగుండం అదే తీవ్రతతో సోమవారం అర్ధరాత్రి వరకూ కొనసాగుతూ బలహీనపడుతుందని విశాఖ తుపాన్ హెచ్చరికల కేంద్రం అంచనా వేస్తోంది. శ్రీకాకుళం , విజయనగరం, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, విశాఖ, అనకాపల్లి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. అటు, తూ.గో, పశ్చిమగోదావరితో పాటు ఉమ్మడి కృష్ణా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. అలాగే, విశాఖ, తూ.గో జిల్లాలకు ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చే ప్రమాదం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. గంటకు 30 - 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొన్నారు. మరోవైపు, వాయుగుండం ప్రభావంతో దక్షిణ ఒడిశా జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. మల్కాన్‌గిరిలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలపై ఆయన అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. బుడమేరు వరద ప్రభావం తగ్గినందున కొంత ఉపశమనం లభించిందని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర, గోదావరి జిల్లాల్లో పరిస్థితులపై కలెక్టర్లు, ఉన్నతాధికారులను ఆరా తీశారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, కాకినాడ, ఏలూరు, తూ.గో జిల్లాల కలెక్టర్లతో ఆయన మాట్లాడారు. కాల్వల్లో వరద ప్రవాహాలు, గట్ల పటిష్టతను డ్రోన్ల ద్వారా అంచనా వేయాలని సూచించారు. వరద తగ్గిన ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేయాలని.. అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త వహించాలని నిర్దేశించారు. పునరావాస కేంద్రాల్లోని బాధితులకు ఆహారం, తాగునీరు అందించాలన్నారు. వైద్య శిబిరాలు కొనసాగించాలని పేర్కొన్నారు. అటు, విజయవాడలోని కొన్ని ఇళ్ల మినహా విద్యుత్ పునరుద్ధరణ పూర్తైందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

తెలంగాణలోనూ..తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మంగళ, బుధవారాల్లోనూ కొన్నిచోట్ల వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పారు. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కరీంనగర్, జగిత్యాల, కరీంనగర్, ములుగు, పెద్దపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం పై దృష్టి సారించాలి

**జిహెచ్ఎంసి పరిధిలో ప్రజావాణి కి నేడు 126 అర్జీలు**

**: కమిషనర్ ఆమ్రపాలి కాట**

హైదరాబాద్,ప్రజావాణిలో వివిధ సమస్యల పై వచ్చిన దరఖాస్తుల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట అధికారులకు ఆదేశించారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి వివిధ సమస్యల పరిష్కారానికి నగరం నలుమూలల నుండి ప్రజలు తరలి వచ్చారు. కమిషనర్ ఆమ్రపాలి కాట ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ఆయా విభాగాల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటి కప్పుడు పరిష్కరించాలని సూచించారు. ఏలాంటి జాప్యం లేకుండా సమస్యను పరిష్కరించి సంబంధిత అర్జీదారులకు తెలియజేయాలని, పరిష్కారం కానట్లయితే అందుకు గల కారణాలు తెలియజేయాలని సూచించారు. ఫోన్ ఇన్ ప్రోగ్రాం ద్వారా 7 విన్నపాలు రాగా సంబంధిత అధికారులకు పరిష్కారానికి పంపారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 49 విన్నపాలు రాగా అందులో టౌన్ ప్లానింగ్ 31, ట్యాక్స్ 4, ఎల్.డబ్ల్యు.ఎస్ 4, ఎలక్ట్రికల్ 2, వెటర్నరీ 2, ఎంటమాలజీ, ఎస్టేట్స్, స్పోర్ట్స్, సి.ఎం.ఓ.హెచ్, ఇంజనీరింగ్, అడ్మిన్ విభాగాలకు ఒక్కొక్కటి చొప్పున విన్నపాలు వచ్చాయి.జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 70 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి 28, శేరిలింగంపల్లి 16, సికింద్రాబాద్ 11, ఎల్బీనగర్ జోన్ లో 9, చార్మినార్ జోన్ లో 4, ఖైరతాబాద్ జోన్ లో రెండు అర్జీలు వచ్చాయని తెలిపారు. అడిషనల్ కమిషనర్లు నళిని పద్మావతి, వేణుగోపాల్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, రఘు ప్రసాద్, సత్యనారాయణ, అడిషనల్ సిసిపి లు గంగాధర్, జాయింట్ కమిషనర్ మహేష్ కులకర్ణి, యస్ సి పసన రెడ్డి, ఆయా విభాగాల అధికారులు, పాల్గొన్నారు.

# ఎల్జీ ఫ్రీ సర్వీస్ ఆఫర్

హైదరాబాద్, సెప్టెంబర్ 9, భారీ వర్షాలు, వరదలు తెలుగు రాష్ట్రాలను అతలాకుతలం చేసిన విషయం తెలిసిందే. భారీగా వరదలు ముంచెత్తడంతో బాధితులు సర్వం కోల్పోయి రోడ్డున పడ్డారు. ఈ క్రమంలో ప్రభుత్వాలు వారిని ఆదుకునే పనిలో నిమగ్నమయ్యాయి. ఇటు రాజకీయ నాయకులు, సినీ నటులు, వ్యాపార వేత్తలతోపాటు పలువురు ప్రముఖులు వరద బాధితులకు తమకు తోచిన విధంగా సాయం చేస్తున్నారు. ఇటు రెండు తెలుగు రాష్ట్రాల సీఎం సహాయ నిధికి మనీని ట్రాన్స్ఫర్ చేస్తున్నారు. ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీ.. ఎల్జీ సంస్థ కూడా వరద బాధితులకు సాయం చేసేందుకు ముందుకు వచ్చింది. వరద బాధితులకు ఉచిత సేవలు అందిస్తామంటూ ప్రకటించింది.ఇందుకు సంబంధించి ఇతర మీడియాలో వచ్చిన కథనాల ప్రకారం పూర్తి వివరాల్లోకి వెళితే.. తెలుగు రాష్ట్రాల్లోని విజయవాడ, ఎన్టీఆర్, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో వరద భారీగా ముంచెత్తడంతో ఇళ్లలోని టీవీలు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు పాడైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వారికి ఉచిత సేవలు అందించేందుకు ప్రముఖ ఎల్జీ ఎలక్ట్రానిక్ సంస్థ ముందుకువచ్చింది. వరద నీటిలో తడిచిన ఎల్జీ ఎలక్ట్రానిక్స్ వస్తువులకు ఉచితంగా సర్వీస్ అందిస్తామని స్పష్టం చేసింది. అదేవిధంగా స్పేర్ పార్టులపై 50 శాతం డిస్కౌంట్ కూడా ఇస్తామంటూ వెల్లడించింది. వరద బాధితులు తమ ఎల్జీ వస్తువులు పాడైతే తమను సంప్రదించాల్సిందిగా సదరు సంస్థ కోరింది. దీంతో వరద బాధితులకు కొంత ఊరట లభించనున్నది.

# క్షేత్ర స్థాయి సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

**సీపీ సుధీర్ బాబు**

**ట్రాఫిక్ సిబ్బందికి నూతన టోపీలు**

**అందజేసిన కమిషనర్**

రాచకొండరాచకొండ పరిధిలో పోలీసు సిబ్బంది సంక్షేమ చర్యలలో భాగంగా రాచకొండ ట్రాఫిక్ వింగ్ సిబ్బందికి (500) తెల్లటి టోపీలను ఈరోజు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయి సిబ్బంది శ్రేయస్సుకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని, రాచకొండ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సిబ్బందికి ఈ టోపీలు ఒక చిరు ప్రశంస అని, వారికి విధి నిర్వహణ మరింత సులభతరం అవుతుంది అని పేర్కొన్నారు.క్షేత్ర స్థాయి విధుల నిర్వహణలో ట్రాఫిక్ విభాగ సిబ్బంది రోజువారీ విధుల్లో పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్న కమిషనర్ తక్షణమే స్పందించి ఎండలు మరియు వర్షం నుండి సిబ్బందికి మరింత సౌకర్యాన్ని మరియు రక్షణను అందించే ఉద్దేశంతో కొత్తగా రూపొందించిన టోపీలను ట్రాఫిక్ సిబ్బంది అందరికి అందించనున్నారు. గతంలో ట్రాఫిక్ సిబ్బందికి ఇవ్వబడ్డ వైట్ హెల్మెట్లు బరువు సుమారు 365 గ్రాములు కాగా కొత్త ట్రాఫిక్ టోపీల బరువు 165 గ్రాములు మాత్రమే అనగా 200 గ్రాములు తేలిక. తద్వారా రోజువారీ విధుల నిర్వహణలో ఈ టోపీలు సులభంగా ఉపయోగించడం మరియు మరింత సౌకర్యవంతంగా ఉంటాయని అన్నారు.

# కాంగ్రెస్, ఆప్ ల మధ్య చర్చలు విఫలం

**హర్యానా అసెంబ్లీ ఎన్నికలు-2024కు**

**ఆమ్ ఆద్మీ పార్టీ తొలి జాబితా విడుదల**

చండీగఢ్ సెప్టెంబర్ 9: హర్యానా అసెంబ్లీ ఎన్నికలు-2024కు ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) 20 మంది అభ్యర్థులతో తొలి జాబితా విడుదల చేసింది. హర్యానా అసెంబ్లీ ఎన్నికలు అక్టోబర్ 5న జరుగనున్నాయి. కాగా పొత్తు విషయంలో కాంగ్రెస్, ఆప్ ల మధ్య చర్చలు సఫలం కాలేదని సమాచారం. ఆప్ విడుదల చేసిన తొలి జాబితాలో కలాయత్ నుంచి అనురాగ్ ధంధ, మేహా నుంచి వికాస్ నెహ్రా, రోతక్ నుంచి హుడా పోటీ చేస్తున్నారని స్పష్టం అయింది. హర్యానా ఎన్నికలకు నామినేషన్లు దాఖలు చేసేందుకు చివరి తేదీ సెప్టెంబర్ 12. హర్యానా అసెంబ్లీకి మొత్తం 90 నియోజకవర్గాలకుగాను ఎన్నికలు జరుగనున్నాయి.